

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం | 26 | జనవరి | 2025 ◆ పేజీలు : 15


## దేశంలో పారదర్శకతతో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రపంచానికే ఆదర్శం

- ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనది
- ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



2 లో...



# మహిళలను కోటీశ్వరులను చేయడమే... ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కలెక్టరేట్ లో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యుల ద్వారా నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్ ను శనివారం ఆయన ప్రారంభించారు. మహిళలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికసాధికారత సాధించినప్పుడే వారితో పాటు, కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో మహిళకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మహిళ శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర పథకాలు కూడా మహిళలకు అందజేస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్

మిగతా 2 లో...



## వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా

- 500 కోట్లతో తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు
- కౌన్సిల్ పదవి కాలం ముగిసిన కౌన్సిల్ సభ్యులు ప్రజలకు సేవలు అందించాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- 3 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

రానున్న వేసవిలో నల్గొండ పట్టణానికి నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యామ్నాయ ఫీడర్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ పట్టణానికి విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డిమాండ్ కు తగ్గ సరఫరాను ఇస్తున్నామని తెలిపారు. శనివారం అయన నల్గొండ

మిగతా 2 లో...

## రోగుల ప్రాణాలను కాపాడేది డాక్టర్లు మాత్రమే...

- ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మంచి వైద్య సేవలు అందించాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




2 లో...

## ప్రజలకు సేవ చేయాలంటే... పదవులే ఉండాల్సిన అవసరం లేదు



2 లో...

- ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలి
- వచ్చే ఎన్నికల్లో పోటీ చేసినా చేయకపోయినా ప్రజలకు సేవ చేస్తా
- ప్రజల మనసులు గెలుచుకొని మళ్ళీ కౌన్సిల్లోకి రావాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- మున్సిపల్ నూతన కౌన్సిల్ సమావేశం, కమిషనర్ ఛాంబర్ ప్రారంభం

## గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి
- ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి
- ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం చదవాలి
- నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్



2 లో...

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి (గణతంత్ర దినోత్సవం) 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకాల అమలుకై గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణీత నమూనాలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల అమలులో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన



రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఒ అండ్ సర్వే బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్ధిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో, వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, గృహ నిర్మాణ పిడి రాజకుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## దేశంలో పారదర్శకతతో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రపంచానికే ఆదర్శం

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అతి విలువైనదని, 18 సంవత్సరములు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడే ఎన్నికల్లో నామినేషన్ ప్రారంభం నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా పనిచేస్తుందని, మన దేశంలో పూర్తి పారదర్శకతతో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మనదేశం మానవ హక్కుల పరిరక్షణలో, అభివృద్ధిలో చైతన్యమై అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచిందని అన్నారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పౌరుడు ప్రాథమిక బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, దేశ భవిష్యత్తులో తాను కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారి చేత ఓటు హక్కు కలిగి ఉంటామని, ఓటు హక్కును వినియోగించుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోగుల ప్రాణాలను కాపాడేది డాక్టర్లు మాత్రమే



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

రోగుల ప్రాణాలను కాపాడేది డాక్టర్లు మాత్రమే అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. డాక్టర్లను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని, ప్రత్యేకించి దేవరకొండ, నాగార్జునసాగర్, మునుగోడు తదితర ఆస్పత్రులతో పాటు, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అలాగే ఎక్కడైనా ఖాళీలు ఉంటే అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. వివిధ కారణాలతో ఆసుపత్రులకు వచ్చే రోగులను ప్రభుత్వ వైద్యులు మాత్రమే కాపాడగలరని అన్నారు. జిల్లాలోని వైద్యులు ఉత్తమమైన సేవలను అందించి ప్రజలకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

పక్కనే 36 కోట్ల రూపాయలతో అదనపు బ్లాక్ లు నిర్మిస్తున్నామని చెప్పారు. మహిళలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలాన్నింటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబాలకు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, అడిషనల్ పిడి శారద, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం ప్రారంభం...**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన మున్సిపల్ కౌన్సిల్ నూతన సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, పలువురు కౌన్సిల్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయాలంటే పదవులే ఉండాల్సిన అవసరం లేదు

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఉంటే పదవులే ఉండాల్సిన అవసరం లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ మున్సిపల్ పాలకవర్గం చివరి సమావేశం, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ నూతన కౌన్సిల్ సమావేశ మందిరం, కమిషనర్ చాంబర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజకీయంలో ఉన్నప్పుడు పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసినా చేయకపోయినా ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. నల్గొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ఈ పాలకవర్గం ఎంతో కృషి చేసిందని అభినందించారు. పట్టణ ప్రజలకు ప్రధాన సమస్యలైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు,తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుత కౌన్సిలర్లు మాజీలైన ప్రజలు తమ వద్దకు వచ్చినప్పుడు వారి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం ముగియడంతో ప్రత్యేక అధికారులతో పాలన సాగుతున్న మాజీ కౌన్సిలర్లు అంతా ప్రజల సమస్యలను అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో



కూడా మరోసారి ప్రజల మనసులను గెలుచుకొని మళ్లీ కౌన్సిల్లో అడుగు పెట్టాలని ఆకాంక్షించారు. వార్డులలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గాన్ని సన్మానించారు.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు అందరితో మంత్రి ఫోటోలు దిగారు. అన్ని పార్టీలకు చెందిన కౌన్సిలర్లను మంత్రి ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ముసాక్ అహ్మద్, అన్ని పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా

(మొదటి పేజీ తరువాయి...)

పట్టణంలోని బీట్ మార్కెట్ లో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. వేసవికాలంలో పట్టణంలో విద్యుత్ కు ఎంతో డిమాండ్ ఉంటుందని, ఇక్కడ ప్రజలు ఏసీలు, ఫ్యాన్లు వంటివి లేకుండా ఉండలేని పరిస్థితిని అందువల్ల వీలైనంత ఎక్కువ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేవలం 100 రోజుల్లో బీట్ మార్కెట్ విద్యుత్ సబ్ స్టేషన్ ను పూర్తి చేయడం పట్ల ఆయన విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. ఈ సబ్ స్టేషన్ తో పాటు, మునుగోడు రోడ్డు, దేవరకొండ రోడ్డు, పానగల్ సావర్కర్, శివాజీ నగర్ లో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే ఇక నల్గొండ పట్టణానికి ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ ను అందించవచ్చని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లెముల రిజర్వాయర్ ను నీళ్లతో నింపి కాలువల ద్వారా నీరు అందిస్తున్నందున ఆ ప్రాంతంలో విద్యుత్ కు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేసవికాలంలో పట్టణానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఫీడర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది తమ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నల్గొండ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా సంవత్సరకాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేయించి తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పనులు చేపట్టడం జరిగిందన్నారు. 11 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 11 నీటి ట్యాంకులను నిర్మించడం జరుగుతున్నదని ,వచ్చే ఏప్రిల్ నుండి ప్రతి ఇంటికి ప్రతిరోజు కృష్ణ తాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వీటితోపాటు, అదనంగా 109 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పనులు చేపట్టనున్నామని, ఇందుకు వారం రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. ఆదివారంతో మున్సిపల్ కౌన్సిల్ పదవి కాలం ముగియనున్నప్పటికీ జిల్లా కలెక్టర్, అధికారులు అలాగే ప్రస్తుత కౌన్సిల్ సభ్యులు అందరూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రానున్న వేసవిలో ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా సేవలందించేందుకుగాను బీట్ మార్కెట్లో 33/11 కె వి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, అందులో అవసరమైన అన్ని రకాల సామాగ్రిని ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, విద్యుత్ శాఖ సీఈ బాలస్వామి, ఎస్ఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సర్పంచ్ ఎన్నికలకు మోగనున్న నగారా...

## –మూహుర్తం ఫిక్స్..!!!

**నిడమానూరు,జనవరి 25(ప్రజాజ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికలపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్నది. వచ్చేనెల నిర్వహిస్తారా? లేదంటే ఎండాకాలం ముగిసే సమయంలో నిర్వహిస్తారా? అనే చర్చ గ్రామాల్లో మొదలు రాష్ట్రస్థాయి వరకు జరుగుతున్నది. ఇప్పటికే దాదాపు ఏడాదిగా గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతున్నది. ఏడు నెలల క్రితమే ఎంపీపీ, జెడ్పీ చైర్మన్ల పదవీ కాలం పూర్తికావడంతో ఆ పనులు సైతం స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలోనే ఉన్నాయి. దీనికి తోడు రేపటి నుంచి మున్సిపాలిటీలు సైతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలోకి వెళ్లనున్నాయి. దీంతో స్థానిక ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుం దోనన్న ఆసక్తి నెలకొన్నది.








**-రెండు, మూడు రోజుల్లో క్లారిటీ..**

గతంలో పలుమార్లు లోకల్ బాడీ ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షలు నిర్వహించారు. కానీ, ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని మాత్రం గోప్యంగా ఉంచినట్టు ప్రచారం జరుగుతున్నది. ఏ చిన్న విషయం సైతం బయటకు లీక్ కాకుండా జాగ్రత్త పడినట్టు టాక్. ఫారిన్ టూర్ ముగించుకుని హైదరాబాద్ కు వచ్చిన ఆయన.. రెండు, మూడు రోజుల్లో లోకల్ బాడీ ఎన్నికలపై సమీక్ష నిర్వహించి క్లారిటీ ఇచ్చే అవకాశం ఉన్నదని సెక్రెటేరియట్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. సీఎం నిర్ణయం ఎలా ఉంటుందోనని అటు అధికారులు ఇటు మంత్రులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఫైనల్ చేసి ఎన్నికల సంఘానికి సమర్పిస్తే వచ్చే నెలలో . గానీ, లేదంటే మే చివరన.. లేదా జూన్ లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నదని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

**-పథకాలు కలిసివస్తాయనే టాక్..**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీతో పాటు రైతుభరోసా, ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ఈ నెల 26న ప్రారంభించనున్నారు. వీటి అమలు సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించనున్నారు. దీంతో ఊరూరా పండగ వాతావరణం నెలకొంటుందనే అభిప్రాయాన్ని కాంగ్రెస్ లీడర్లు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి టైంలో లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తే పార్టీకి రాజకీయంగా ప్రయోజనం కలుగుతుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రైతుభరోసా కోసం రూ.8,500 కోట్లు, ఆత్మీయ భరోసాకు రూ.600 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ప్రస్తుతం 3 లక్షల మందికి కొత్తగా రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రతి గ్రామంలోనూ మొదటి విడతలో కనీసం 10 మందికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఇంతటి పాజిటివ్ టైమ్ ఉన్నప్పుడు వచ్చే నెలలో పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహిస్తే పార్టీకి మైలేజ్ వస్తుందని టాక్.

**-ఇప్పుడు కుదరకపోతే మే తర్వాతే?**

ఒకవేళ ఎన్నికలు వచ్చేనెలలో నిర్వహించకపోతే మే చివర్లో లేదంటే జూన్ లో నిర్వహిస్తారనే ప్రచారం ఉంది. ఎందుకంటే మార్చి మూడో వారంలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఆ తర్వాత ఇంటర్ ఎగ్జామ్స్.. అనంతరం పాఠశాల విద్యార్థులకు పరీక్షలు ఉంటాయి. ఆ టైంలో ఎన్నికల నిర్వహణ కష్టతరంగా మారనుంది. అవన్నీ ముగిశాక ఏప్రిల్ చివరలో ఎన్నికలు నిర్వహిస్తే ఎండకాలం ఎఫెక్ట్ ఫలితాలపై ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎంత పకడ్బందీ ఏర్పాట్లు చేసినా తాగునీటి కొరత, కరెంట్ కోతలు సహజంగా తలెత్తుతాయి. అందుకే మే చివరన లేదా జూన్ లో ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుదనే చర్చ మొదలైంది.

**-రిజర్వేషన్ల ఖరారుకు 3, ఎన్నికల నిర్వహణకు మరో 3 వారాలు**

ఎన్నికల నిర్వహిణకు ముందుగా బీసీ రిజర్వేషన్లను ఫైనల్ చేయాలి. ఆ బాధ్యతలు చూసే డెడికేషన్ కమిషన్ కు బీసీ కులగణన రిపోర్టును అందించాలి. ఇప్పటివరకు కులగణన రిపోర్టు కమిషన్ కు అందించారా? లేదా? అనే విషయంపై క్లారిటీ లేదు. ఒకవేళ ఇప్పటికే బీసీ కులగణన లెక్కలు డెడికేషన్ కమిషన్ కు సమర్పించి ఉంటే రిజర్వేషన్లను ఫైనల్ చేసేందుకు 3 నుంచి 4 వారాల టైం పడుతుంది. రిజ్వర్వేషన్లు ఫైనల్ అయ్యాక షెడ్యూల్ ఇచ్చి, ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడానికి ఎన్నికల కమిషన్ కు మరో 3 వారాల సమయం అవసరం పడుతుంది.

**-నేటి నుంచి 'మున్సిపల్'లో స్పెషల్ ఆఫీసర్ల పాలన**

రాష్ట్రంలో 130 అర్బన్ లోకల్ బాడీస్ పదవీ కాలం రేపటితో ముగియనుంది. అక్కడ స్పెషల్ ఆఫీసర్లను నియామకానికి మున్సిపల్ శాఖ ఇప్పటికే ఫైల్ సిద్ధం చేసింది. ఎక్కడ ఏ ఆఫీసర్ ను నియమించాలనే అంశంపైనా కసరత్తు పూర్తి చేసింది. సీఎం రేవంత్ ఆమోదం పొందిన వెంటనే జాబితాను అధికారులు ప్రకటించనున్నారు. చిన్న మున్సిపాలిటీలకు ఆర్డీవో స్థాయి అధికారి, పెద్ద మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు అడిషనల్ కలెక్టర్లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించే అవకాశముంది. ఒకవేళ అధికారులు సరిపోకపోతే వివిధ విభాగాల్లో హెచ్ ఓడీలుగా పనిచేస్తున్న అధికారులను సైతం ప్రత్యేక అధికారులుగా నియమించే చాన్స్ ఉన్నది.

## ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు



**చిట్యాల జనవరి 25 ప్రజా జ్యోతి**

చిట్యాల మండలంలో పెద్దకాపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి మైల సత్తయ్య ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించిన రిటైర్డ్ జడ్జి గుంటోజు గోవర్ధన చారి మాట్లాడుతూ ఈ ఉమామహేశ్వర దేవాలయం అభివృద్ధికి నాపాటు ప్రముఖులు తమతమ శక్తి మేరకు విరాళలు అందించి దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. రానున్న రోజుల్లో ఈ దేవాలయం నిత్య పూజలు అందుకోవాలని అందుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు టీచర్ తాటి చంద్రమౌళి, ఉప్పల రవీందర్, కుర్ర సత్తయ్య , సిలివేరు నరసింహ,మోరా రాములయ్య, నరసింహ, రామలింగం పాల్గొన్నారు.

## పోలేపాక రామచంద్రు ను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ గుడిపాటీ



**తుంగతుర్తి, జనవరి 25, (ప్రజా జ్యోతి);**

తుంగతుర్తి మండల అక్షిత రిపోర్టర్ పోలేపాక రామచంద్రు తండ్రి బిక్షం గురువారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు శనివారం అయిన నివాసానికి వెళ్లి బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సైదులు వెంట 6 టీవీ రిపోర్టర్ ఆకారపు ఎల్లయ్య, ప్రజా జ్యోతి రిపోర్టర్ కొండగడుపుల ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నరాల వీరయ్య ఉన్నారు.

## శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఆకట్టుకున్న స్వపరిపాలన దినోత్సవం వేడుకలు



**నడిగూడెం, జనవరి 25, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నా యి. విద్యార్థులే జిల్లా కలెక్టర్ ,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, డీఈవో, ఎంఈఓ, హెచ్ఎం ,కరస్పాండెంట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయ వృత్తి, బోధనపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన కరస్పాండెంట్ మ హేష్ పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య సైదులు హర్ష రాంబాబు రమ్య మల్లికా , రజియా,లక్ష్మీ వైదేహి జ్యోతి నాగమణి త్రివేణి విమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసిడి సాధనకు డప్పు మోగిద్దాం.

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సైదులు మాదిగ.



**నడిగూడెం, జనవరి 25, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి సాధనకై ప్రతి మాదిగ పల్లె నుంచి డప్పు తో మోగించి హైదరాబాదు నడిబొడ్డున దండోరా వేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ,ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోష మాదిగలు అన్నారు. శనివారం మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతుకుల సదస్సును విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆయా గ్రామ కమిటీలను వేశారు. బృందావనపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా కంభంపాటి వెంకన్న, ఉపాధ్యక్షులుగా కంభంపాటి హరినాథ్, ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్, కోశాధికారిగా మాతంగి మాధవరావు, వేణుగోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా సంపతి లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సంపతి ప్రసాద్, కోశాధికారిగా సంపతి వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా కోకన్వీనర్ పందిటి నవీన్ కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు కంభంపాటి శ్రీనివాసరావు, కంభంపాటి నాగేశ్వరరావు, సంపతి రవి, లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో జాతీయ ఓటర్ దినోత్సవం ప్రతిజ్ఞ.



**నడిగూడెం ,జనవరి 25, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో 75 వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా అధికారులు శనివారం ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మహిళా ఓటర్లకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,బి ఎల్ వో లు పాతకోట్ల కొండలమ్మ, పందిరి సవిత, ఎలుగూరి కవిత, ఓటర్లు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్యానికి ప్రజాజ్యోతి నాంది కావాలి

### క్యాలెండర్ ఆవిష్కరించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ టౌన్, జనవరి 25 ( ప్రజా జ్యోతి):**

నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల్లో ఆదరణపొందిన పత్రికగా ప్రజా జ్యోతి ముందు వరుసలో ఉండాలని, ఇదే ఒరవడితో ప్రజల్లో చైతన్యం తేవాలని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు. శనివారం కోదాడ పట్టణంలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ సమక్షంలో ఆయన ప్రజా జ్యోతి దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రజా జ్యోతి దినపత్రిక నికార్సైన వార్తలు అందిస్తూ ప్రజలను ఆలోచింప చేసే విధంగా ముందుకు సాగుతున్నదన్నారు. ఉన్నత విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రజలకు అందించాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను వెలికి తీసే విధంగా జర్నలిస్టులు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ అద్భుతంగా ఉందని ఆయన కితాబు ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పత్రికలు పనిచేయాలని పత్రికలో వార్త వస్తే అది నిజం అనే విధంగా ఉండాలని ఆ విధంగా వార్తలు ప్రచురిస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ప్రజా జ్యోతి టౌన్ రిపోర్టర్ నరేష్ వర్మ చిలుకూరు రిపోర్టర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల జాగ్రత్త వహించాలి.

**సూర్యా పేట జిల్లా ప్రతినిధి జనవరి 25(ప్రజాజ్యోతి ):**



క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండి,తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా త్వరగా కోలుకోవచ్చని డాక్టర్ శివ ప్రసాద్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 20వ వార్డు జమ్మిగడ్డ లో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు దగ్గు,జ్వరం,ఆకలి లేకపోవడం,బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.మందులు సకాలంలో వాడితే క్షయ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవచ్చన్నారు.అనంతరం రోగులకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో 20 వ వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్,ఎల్ టి సుష్మ,సూపర్వైజర్ ఏక స్వామి,ఏఎన్ఎం సువర్ణ,ఆశ వర్కర్లు ఉమా,రజిత,బైన భాయ్,అంగన్వాడి టీచర్ పద్మ, ఆయమ్మ భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్ అసిస్టెంట్ల అసోసియేషన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన మంత్రి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**



నల్గొండ జిల్లా సాంకేతిక సహాయకుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్, డైరీ ని శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మహేశ్వరం రమేష్, యాదయ్య వారితోపాటు జేఏసీ చైర్మన్ శ్రీనివాస చారి, మీడియా సలహాదారులు పెరుమాళ్ళ సత్యనారాయణ, ఏపీఓ,అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఈసీలు దారా రాంబాబు, వీసం నాగరాజు, సిఓ సంగం జిల్లా అధ్యక్షులు రాజు, రఫీ, గౌరవ సలహాదారులు రమణ,యాదయ్య, సీనయ్య, ఎల్లయ్య, పాల్గొన్నారు.

# పదవి పోయిందనే చింత వద్దు....

# పట్టణ అభివృద్ధికి కలిసి రావాలి...!





- మున్సిపల్ పాలకవర్గం సన్మానోత్సవంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్
- నేటితో ముగిసిన పాలకవర్గ పదవీకాలం
- ప్రజల్లో మీ గౌరవానికి భంగం కలగకుండా కాపాడే బాధ్యత నాది
- ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారు ఎవరైనా సహించేది లేదు
- మూడు నెలల పాటు మిర్యాలగూడలో ఫ్లెక్సీల ఏర్పాటు నిషేధం
- చిట్ట చివరి సమావేశంలో పలు తీర్మానాలకు ఏకగ్రీవ ఆమోదం

**మిర్యాలగూడ, జనవరి 25,( ప్రజాజ్యోతి ):**

నేటితో పదవీకాలం ముగుస్తుందని చింతపడకండి... మిర్యాలగూడ అభివృద్ధి కోసం మీ సహకారం అందించండి... మీ గౌరవానికి భంగం వాటిల్లకుండా కాపాడే బాధ్యత నాది అన్నాడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). మున్సిపల్ పాలకవర్గానికి నేటితో పదవీ కాలం ముగియనుండటంతో శని వారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తిరునగర్ భార్గవ్ అధ్యక్షతన అత్యవసర, చిట్టచివరి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల వివరాలతో కూడిన 21 తీర్మానాలకు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతరం కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ తాను మీలో ఒకడిగా కౌన్సిలర్ గా ఉండి ఎమ్మెల్యేగా గెలుపొందానని ప్రజల అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తే ఎవరైనా ఉన్నత స్థానాలకు రావచ్చని అన్నారు. తాను సామాజిక సేవకుడిగా రాజకీయాలకు వచ్చానని, రాజకీయ కక్షలకు, ఏకపక్ష నిర్ణయాలకు తావు లేదన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా మిర్యాలగూడ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందన్నారు.ఈ అభివృద్ధిలో పార్టీలకతీతంగా అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఇకపై ప్రత్యేక అధికారి పాలన కొనసాగుతుందని, రెండు వార్డులకు ఒకరు చొప్పున వార్డ్ ఇన్చార్జిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వార్డులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వారి దృష్టికి తీసుకు వెళితే వెంటనే పనులు పూర్తి చేస్తారని తెలిపారు.

**అభివృద్ధి కోసం స్పెషల్ డ్రైవ్ :-**

పట్టణంలో అభివృద్ధి కోసం ఉదయం 6 గంటల నుండి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తారని ఎమ్మెల్యే అన్నారు. వార్డు ఇన్చార్జులు, మున్సిపల్ సిబ్బంది, పరిశుద్ధ కార్మికులు విధిగా తమ బాధ్యతలు నిర్వహించాలన్నారు. మూడు నెలల పాటు ఫ్లెక్సీల ఏర్పాటు నిషేధం:– మిర్యాలగూడ పట్టణంలో జనవరి 26 నుండి మూడు నెలల పాటు ప్రధాన రహదారుల్లో ఫ్లెక్సీల ఏర్పాటు నిషేధమని ఎమ్మెల్యే తెలిపారు. రాజు చౌక్ నుండి ఈదుల గూడెం వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, సాగర్ రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమం ఉంటుందని వారి పనులకు అడ్డు రాకుండా ఫ్లెక్సీల ఏర్పాటు పై నిషేధం విధిస్తున్నట్లు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. చిట్టచివరి సమావేశంలో కౌన్సిలర్లు ఇలియాజ్ ఖాన్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, బండి యాదగిరి రెడ్డి, కొమ్మన నాగలక్ష్మి , జావీద్ లు మాట్లాడుతూ తమ వార్డు సమస్యలను సభ దృష్టికి తీసుకురావడంతో, వీలైనంత తొందరలో వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విజయవంతంగా ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్నందుకు పాలకవర్గాన్ని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, కమిషనర్ ఎండి యూసుఫ్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఈ వెంకన్న,మెప్మా అధికారి బక్కయ్య, టిపిఓ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ బీఎల్ఓగా అవార్డు అందుకున్న బిఎల్ఓలు




**తుంగతుర్తి, జనవరి 25, (ప్రజా జ్యోతి);**

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి మండలంలో ఐదుగురు అంగన్వాడి టీచర్లకు నిబద్ధతతో విధులు నిర్వహించినందుకు గాను ఉత్తమ బి ఎల్ ఓ గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతులమీదుగా ఉత్తమ బీఎల్ఓ అవార్డులు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రశంసా పత్రం అందుకున్న వారిలో అంగన్వాడి టీచర్లు ఏ అనిత. కే మంగమ్మ. కే అమృత. జి శోభ. డి ఉమామహేశ్వరి. సిహెచ్ రజిత లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మేము చేసిన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన అధికారులకు, అందుకు సహకరించిన సీడీపీఓకు, ప్రజలకు, మా సహచర అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం



**కోదాడ టౌన్, జనవరి 25 ( ప్రజా జ్యోతి):**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం వద్ద గల అంతర్రాష్ట్ర రవాణా చెక్ పోస్ట్ వారి ఆధ్వర్యంలో బాలాజీ నగర్లో గల గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో శనివారం ట్రాఫిక్ నిబంధనలు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ రోడ్డు ప్రమాదాలు ,నివారణ, రోడ్డు భద్రత పాటించవలసిన నియమాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. మద్యపానం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేర మని ఇట్టి నేరాలకు మూడు నెలలు జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరు గుతుందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన ,ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ అవగాహన సదస్సులో ,మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్. రాజ మహమ్మద్, కే.శ్రీనివాస్, షేక్ జిలాని, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ ,సంపత్ గౌడ్ , పాఠశాల నిర్వాహకులు నాగజ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది , కానిస్టేబుల్స్ , జానకిరామ్, ఉప్పయ్య, సిబ్బంది నాగేశ్వరరావు, కొండల్,కోటి,నాగరాజు, పాల్గొన్నారు.

# ఆగస్టు 15న జెండా ఎగరేస్తాం!!! జనవరి 26న ఆవిష్కరిస్తాం!! -తేడా ఏంటీ?...

**నిడమనూరు,జనవరి 25 (ప్రజాజ్యోతి):**

ప్రతి సంవత్సరం ఆగస్టు15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవేస్తారు. ఆగస్టు15 రోజున జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన కడతారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగుతారు.మొదటి స్వాతంత్య్ర దినోత్సవం రోజున బ్రిటిష్ దేశ జెండాను దింపుతూ మన దేశ జెండాను పైకి ఎగురవేశారు. స్వాతంత్య్రం వచ్చిందని తెలియజేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు. ఇది కొత్త దేశ ఆవిర్భావానికి ప్రతీకగా నిలుస్తుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని పైభాగంలో కట్టి, పైకి లాగకుండా విప్పుతారు. ఇలా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ఇప్పటికే దేశం స్వతంత్రంగా ఉందని తెలియజేస్తారు. ఈ రెండు తేదీలలో జెండాను రెపరెపలాడిస్తారు.

–**(గమనిక: ఇక్కడ జనవరి 26 నాడు జెండాను అప్పటికే కర్ర / పోల్ కి పైన కట్టి ఉంచుతాము కనుక ఆగస్ట్ 15 లాగా జెండాను కింది నుండి పైకి లాగము).**

దేశ పౌరుల ప్రతినిధి, భారత పార్లమెంటుకు ప్రజలచే నేరుగా ఎన్నికైన దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవం రోజున జెండా ఎగురవేస్తారు.గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడానికి ఒక కారణం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు.అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు. దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రిపబ్లిక్ డే నాడు మహోన్నత జెండాను ఆవిష్కరిస్తారు.అయితే ఇక్కడ గమనించాల్సిన వ్యత్యాసం ఏమిటంటే, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి జెండాను ఎగురవేస్తారు. గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. ఇంకొక వ్యత్యాసం ఏమిటంటే స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వేడుకలు రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతాయి. స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్ 15 నాడు జెండా ఎగురవేసే కార్యక్రమం ఎర్రకోటలో జరుగుతుంది. గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాజ్ పథ్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది.ఈ విషయం ఇప్పటికీ చాలా మంది ఈ దేశ పౌరులకు తెలియదు (చదువుకున్న వాళ్లకు కూడా చాలా వరకు తెలియదు).జెండా పండుగపై అవగాహన కల్పించడం మన బాధ్యత ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయాలి.

# ప్రజలకు మెరుగైన పాలన అందించారు





**ప్రజాసేవకు విరమణ ఉండదు**

**పదవి లేకున్నా ప్రజలకు సేవలు అందించాలి**

**కోదాడ మున్సిపల్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ టౌన్, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో కోదాడ మున్సిపల్ పాలకవర్గం ముగుస్తున్న సందర్భంగా చైర్మన్ సామినేని ప్రమీల ఆధ్వర్యంలో వారిని శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం అన్ని విధాలుగా కృషి చేసిందని గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎంతో కష్టపడి పనిచేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కరోనా మహమ్మారి, ఇటీవల వచ్చిన వరదల్లో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం, పారిశుద్ధ్య కార్మికులు తమ శక్తి వంచన లేకుండా అన్ని విధాలుగా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ ప్రజల మన్ననాలను పొందారన్నారు. ప్రజాసేవకు విరమణ ఉండదు అని పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగను కలిసిన చింతాబాబు మాదిగ



**కోదాడ టౌన్ ,జనవరి 25 (ప్రజా జ్యోతి):**

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దక్షిణ తెలంగాణ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చింతాబాబు పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేటలో మందకృష్ణ మాదిగను తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగతో కలిసి తమ మద్దతును తెలిపారు. మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వాల కళ్ళు తెరిపించి సభను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం



**గరిడేపల్లి, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన కడారు వెంకటేశ్వర్లు, సంద్ర శివ లకు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి శాలువులతో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు బాధ్యతగా పనిచేస్తూ నిజాయితీగా సమస్యలను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషించి సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో తాటికొండ లక్ష్మయ్య,కుక్కడపు గురవయ్య,కొంపెల్లి కృష్ణారావు చాగంటి వీరయ్య,గుడుగుంట్ల బిక్షం,విజయ్, కుర్ర గోపి, ఉపేందర్,రాపోలు నవీన్, త్రిపురం సుధాకర్ రెడ్డి,బాదే నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు షాకింగ్...

**–ఆదివారం సుక్క...ముక్కా బంద్..**



**నిడమనూరు ,జనవరి 25(ప్రజాజ్యోతి):**

వీకెండ్ వచ్చిందంటే.. చాలా మంది మందు, విందుతో ఎంజాయ్ చేస్తుంటారు. అలాంటి వారికి ఇది బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఆదివారం(రేపు) మద్యం, మాంసం దుకాణాలు మూతపడనున్నాయి. తిరిగి సోమవారం ఉదయం తెరుచుకోనున్నాయి. జనవరి 26న 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో వైన్ షాపులు, మాంసం విక్రయించే దుకాణాలు బంద్ చేయాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేశాయి.అంతేకాదు, ఈరోజు రాత్రి నుంచే జంతువులను వధించకూడదని సూచించాయి. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాయి. అన్ని పట్టణాల్లో కూడా ఇవే తరహా ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో మద్యం ప్రియులు శనివారం నుంచే షాపుల ముందు క్యూ కట్టారు. ముందుగానే తమకు కావాల్సిన మద్యం బాటిళ్లను కొనుగోలు చేసుకుని ఇంటికి తెచ్చుకుంటున్నారు. సాధారణంగా జాతీయ పర్వదినాలైన జనవరి 26, ఆగష్టు 15, గాంధీ జయంతి వంటి దేశానికి సంబంధించిన ప్రత్యేకమైన రోజుల్లో ప్రభుత్వం మద్యం, మాంసం విక్రయాలను బంద్ చేస్తుంది.

## కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**నూతన మున్సిపల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**





**కోదాడ టౌన్, జనవరి 25 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలుపుతానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు ఆరు కోట్ల రూపాయలతో నూతన మున్సిపాలిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి తన శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం తో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసి రాష్ట్రంలోనే ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కమిషనర్. రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం..



హాలియా,జనవరి25(ప్రజా జ్యోతి )

హాలియా మున్సిపాలిటీ లోని ఆకాంక్ష హైస్కూల్ లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించి పలువురుని ఆకట్టుకున్నారు. గవర్నర్ గా జే.భవ్య శ్రీ, ముఖ్యమంత్రి ఎస్.ఐశ్వర్య,ఉప ముఖ్యమంత్రి కే.స్పందన,హోం మంత్రి మెల్లచెరువు.గమన,విద్యా శాఖ మంత్రి కుంచకూరి. తరుణి, వేంపటీ హాస్య,ఎమ్మెల్యే రమావత్ వెంకటేష్,ఎంపీ వైష్ణవి,ఎమ్మెల్సీ ఆశ్వీత,కలెక్టర్ జీ.రమ్య శ్రీ, జాయింట్ కలెక్టర్ మర్రి.తిలక్, డిప్యూటీ కలెక్టర్ వడ్డే.జోష్ణిక రెడ్డి, డీఈవో కామాక్షి లు పాత్రలు పోషించి పాఠశాలను సందర్శించి తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి తమ అనుభూతులను తెలిపారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మేడే పల్లి మోహన్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.వివిధ పాత్రలను పోషించి పలువురిని ఆకట్టుకున్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు,ప్రిన్సిపాల్ యం.రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అపదలో మేమున్నామంటూ ముందుకు వచ్చిన లింగరాజు పల్లి గ్రామస్తులు



ఆత్మకూర్ ఎం జనవరి 25(ప్రజా జ్యోతి )

ఆత్మకూర్ మండలం లింగరాజు పల్లి గ్రామనికి చెందిన ఇంజమూరి శ్రీనివాస్ గత కొన్ని రోజులు గా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో ని ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న లింగరాజు పల్లి గ్రామస్తులు ఇంజమూరి శ్రీను ని కలిసి ఆరోగ్య వివరాలు తెలుసుకొని తమ వంతు సాయంగా 70,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. దీంట్లో బాగా వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి 20,000, మెట్టు వెంకట్ రెడ్డి 10,000, మెట్టు అనంత రెడ్డి 5,000, భూషి పాక నరేష్ 5,000, అలానే నరేష్ ఆధ్వర్యంలో (తన స్నేహితుని ఆధ్వర్యంలో ) 13,000, ఎర్ర కృష్ణ రెడ్డి 2,000, ఎడ్ల ప్రతాప్ రెడ్డి 1,000, ఆనంతుల నర్సిరెడ్డి 2000, బోయిన రాములు 2000, పడకంటి కొండల చారి 2000, ఎడ్ల రఘపాల్ రెడ్డి 1500, ఆంబోజు అంజయ్య (ఆర్మీ) 1500, ఎడ్ల యాదిరెడ్డి 1000, కావటి మచ్చగిరి 1000, పగిడి పల్లి శ్రీనివాస్ చారి 300, ఎర్ర నవీన్ రెడ్డి 1200, భూషి రవీందర్ 500, ఇంజమూరి నాగరాజు 1000 వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

# ఫిబ్రవరి 7న ఎమ్మార్పియస్ లక్ష డప్పులు వేల గొంతుల జిల్లా స్థాయి డప్పు ప్రదర్శన ను జయప్రదం చేయండి

**– ఎమ్మార్పియస్ సీనియర్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**



ఆత్మకూర్ ఎం జనవరి 25(ప్రజా జ్యోతి )

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని...యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సన్నాహాక ప్రదర్శన ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా జరుగబోతుందని ఈ ప్రదర్శన జయప్రదం కోసం గ్రామ గ్రామాన తరలి రావాలనే పిలుపు తో ఆత్మకూర్ (యం) మండలం సింగారం గ్రామం లో ఎమ్మార్పియస్ యం యస్ పీ డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల కో ఆర్డినేటర్ మందుల లింగ స్వామి మాదిగ మాజీ సర్పంచ్ జామ యాదయ్య మాదిగ మండల నాయకులు మందుల విజయ్ మాదిగ సీనియర్ నాయకులు మందుల ఇసాక్ మాదిగ మందుల కృష్ణ మాదిగ మందుల మహిపాల్ మాదిగ జామ కరుణాకర్ మాదిగ మందుల ఆశీర్వాదం మాదిగ మందుల సాగర్ తదితరులు పాల్గొన్నారు..

## పసునూర్ పెద్ద చెరువును పునర్నిర్మాణం చేయాలి



నాంపల్లి, జనవరి 25(ప్రజాజ్యోతి ):

మండలంలోని పసునూరు గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ద చెరువుని మినీ రిజర్వాయర్ గా చేయాలని నల్లగొండ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాకతీయుల సామ్రాజ్యంలో రాణి రుద్రమదేవి పాలనలో పసునూరు గ్రామంలో 821 ఎకరం విస్తీర్ణంలో పెద్ద చెరువుని 07కుంటలతో కలుపుకొని మూడు కిలోమీటర్ల వానకట్ట పొడవును నిర్మాణం చేయడం జరిగింది, ఆ పెద్ద చెరువు కింద ఉన్న 1000 ఎకరాల వ్యవసాయ భూమికి సాగు కి ఆ రోజుల్లో నీరందించేది, అలాంటి చెరువు ఈనాడు కూడిపోయి, ఇప్పుడు కేవలం 15 ఎకరాల సాగు భూమికి నీరు అందిస్తుంది, వర్షాకాలం వచ్చే నీరు నిలువ లేక వృధాగా నీరు వెళ్లిపోయి కృష్ణ జలాల్లో నీరు కలిసిపోతున్నది, దీనివలన సాగుచేసిన వెయ్యి ఎకరాల వ్యవసాయ భూమి మెట్ట భూమిగా మారి రైతాంగానికి తీవ్రమైన నష్టం జరుగుతుంది, ఆ పెద్ద చెరువుతో పాటు ఆ గ్రామంలో 07 కుంటలకు నీరందక కొంతమంది రైతుల అక్రమానికి గురైంది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఆ పెద్ద చెరువును పునర్నిర్మాణం చేసి ,పూడిక తీయించి, కట్ట వెంబడి గైడ్ వాలు నిర్మాణం చేస్తే ఆ చెరువు ద్వారా నాంపల్లి మండలంలో ఉత్తర భాగంలో తిరుమలగిరి, కేతపల్లి, పెద్దాపురం, గట్ల మల్లేపల్లి, చామల పెల్లి, తుమ్మలపల్లి, గ్రామాలకు ఈ చెరువు నుండి నీరు అందించేది, ఈ చెరువుకు పూర్వకాలంలోనే మెల్లవాయి, రేవెల్లి, పులి కుంట్ల, సుంకిశాల, బండ తిమ్మాపురం దేవత్ పల్లి, ముష్టి పెల్లి శివారు భూములకు నీరు అందించడానికి గతంలోనే కెనాల్స్ పూర్తి అయినవి, అదేవిధంగా నాంపల్లి మండలం తో పాటు గుడిపల్లి పాల్వాయి జూను తుల, మక్క పెల్లి, జూ గూడెం, మైలపురం, కాల్వపల్లి, గుండ్లకుంట, ఆ గ్రామాల వరకు పసునూరి చెరువు నుండి నీరు అందించేది, అలాంటి వనరులు ఉన్న పసునూరు పెద్ద చెరువు ఈ రోజుల్లో 15 ఎకరాల సాగుకు నీరందడం గమనారకం, ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చెరువుల పూడిక తీత కార్యక్రమం పేరు తోటి 80 లక్షల వ్యాయంతో చెరువు పూడిక తీస్తే అంతంత మాత్రాన పని జరిగింది, ఆ చెరువుకు పూర్తిగా నిర్మాణ పనులు జరగాలంటే 15 నుండి 20 కోట్ల బడ్జెట్ పెడితే పనులు పూర్తి అయ్యే అవకాశం ఉంది, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఆ చెరువు పునర్నిర్మాణానికి అధిక నిధులు కేటాయించి చెరువు నిర్మాణం చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రెండోరోజువిజయవంతంగా కొనసాగిన జర్నలిస్టుల క్రీడలు

**క్రికెట్ పోటీలలో ప్రతిభ చాటిన జర్నలిస్టులు**



నల్లగొండ జనవరి 25, (ప్రజాజ్యోతి )

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఎన్జీ కళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ క్రీడా పోటీలలో ప్రతిభను కనబరిచారు. మూడు టీములు అద్భుత ప్రతిభను కనబరిచాయి.ఇందులో ఫైనల్లో ఓడపల్లి మధు దిశా టీం హోరహోరా పోరులో గెలుపొందరు. రాజు ఆంధ్రజ్యోతి టీం రన్నర్ గా నిలిచారు మొదటగా కె ఎన్ అర్ టీం కూడా ప్రదర్శన చేసారు. రింగ్ బాల్ లో సింగిల్స్ లో రవి శంకర్ విజయం సాధించగా రన్నర్ గా సతీష్ జనసేన అలాగే డబుల్స్ లో ఓడపల్లి మధు దిశ టీం విజయం సాధించగా రన్నర్ గా సతీష్ జనసేన టీం గెలుపొందారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శి, పులి మామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్ మాట్లాడుతూ.. మానసిక ఉల్లాసనికి ఆటలు కీలకం అన్నారు. మన రోజు వారి జీవితం లో ఆటలు కీలకం కావాలి అన్నారు. అలాగే గౌరవ సలహాదారులు జయ శంకర్ మాట్లాడుతూ.. మనం వార్తలే కాదు ఆటల్లో కూడా నైపుణ్యం కలిగిన వారీగా ఈరోజు అట తీరుతో తేలింది అని గెలిచినా ఓడిన మనమే అని అన్నారు.ఆటల్లో పాల్గొన్న వారు. రాజు, వినోద్, మల్లి, యాదగిరి, అజిద్, శ్రీకాంత్, అశోక్ రెడ్డి, సురేష్, సాయి, కాశీరం, సందీప్,ప్రవీణ్, కేన్అర్, శ్రీనివాస్, శ్రీను,వెంకట్, ఈశ్వర్, నరేష్, శివ, అసిఫ్, రహిమాన్, నగేష్, తిరుమలేష్, జనార్ధన్, మధు, సాయి బాబా, సాయి, సతీష్, ప్రవీణ్, చారి,రవి, వెంకన్న, జనార్దన్, రామకృష్ణ, చిరంజీవి, మధు, శంకర్, పరమేష్,

## అంజయ్య కుటుంబానికి కౌండిన్య నార్త్ అమెరికా చేయూత

ఆత్మకూర్ ఎం జనవరి 25(ప్రజా జ్యోతి )

ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన రాగిర్ అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,వారి కుటుంబ సభ్యుల జీవన ఉపాధి కల్పించడం కోసం 20 వెయ్యిల రూపాయల జనరల్, కిరాణం వస్తువులను కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారు శనివారం అంజయ్య కుటుంబానికి అందజేసి చేయూతగా నిలిచారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధి నాతి గణేష్ మాట్లాడుతూ అంజయ్య మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థికంగా చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు మాట్లాడారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు గౌడ్ తెలియజేయడంతో వారి కుటుంబానికి సహాయాన్ని అందజేశామని, గీత కార్మికుల గ్రూప్ ఇన్సూరెన్స్ లకు, పేద గౌడ విద్యార్థుల విద్యా బోధన కు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తామని తెలియజేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నాతి గణేష్,బొలగాని జయరాములు లను శాలువా కప్పు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలుగుత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చెరుకు మల్లేష్ మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య జిల్లా నాయకురాలు బీసు ధనలక్ష్మి ఉపాధ్యక్షులు నాతి రాజు కార్యదర్శి కోశాధికారి రంగ స్వామి డైరెక్టర్లు నాతి బాలరాజు, బూడిది రాజు, రాగతి స్వామి ఎస్ వి ఎం పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య ఉపాధ్యాయులు యాసీన్, సుధాకర్, లలిత, మహేశ్వరి, సంతోష తదితరులు పాల్గొన్నారు.



# భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు

**--జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

నేడు నిర్వహించనున్న 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్న పోలీస్ పరేడ్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించారు. గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా అతిథులకు, ప్రజలకు టెంట్లు, కుర్చీలు, తాగునీటి సదుపాయం అన్ని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు.



ఆయా ప్రభుత్వ శాఖలు సాధించిన అభివృద్ధిని ప్రదర్శించే విధంగా శకటాలు ప్రదర్శించాలని చెప్పారు. అంతేకాక ఆయా శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహుకరణకు జాబితాలను సిద్ధం చేయాలని చెప్పారు. 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించనున్నారు. అనంతరం జిల్లాలో సాధించిన అభివృద్ధి, రానున్న సంవత్సరంలో చేపట్టనున్న కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇవ్వనున్నారు. ఆ తర్వాత ఉదయం 9:30 గంటలకు పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఉదయం 9.50 నిమిషాలకు ఆయా ప్రభుత్వ పథకాల కింద లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ ఉంటుంది. అనంతరం ఉదయం 10 గంటలకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు పశంసా పత్రాల పంపిణీ ఉంటుంది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం: తహసిల్దార్ అంజిరెడ్డి

**ఓటర్ ర్యాలీ చేపట్టిన ఎన్సిసి క్యాడేట్లు, తహసిల్దార్, ఉపాధ్యాయులు**




*ఆలేరు, జనవరి 25 (ప్రజాజ్యోతి):*

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ఓటు విలువ తెలుసుకొని సరైన దిశలో ఓటును వినియోగించుకోవాలని ఆలేరు మండల తహసిల్దార్ అంజిరెడ్డి అన్నారు. ఓటరు దినోత్సవం పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణంలో ఎన్సిసి విభాగం, తహసిల్దార్ కార్యాలయం సంయుక్తంగా నిర్వహించిన జాతీయ ఓటర్ దినోత్సవం లో పాల్గొన్న ఆయన ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా, డబ్బులకు ప్రలోప పడకుండా, కుల, మత, భాష పరమైన ప్రభావాలకు లోను కాకుండా ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేయాలని అన్నారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైందని ఓటు వేయడం ప్రతి పౌరుని బాధ్యతని అన్నారు. 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని, ఓటని రెండక్షరాల పదం దేశ చరిత్రనే మారుస్తుందని, కేంద్ర ప్రభుత్వం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం గా ప్రకటించిందని, ఓటు హక్కు వినియోగాన్ని ప్రతి ఓటర్ బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ఎన్సిసి క్యాడేట్లు ఓటు విలువ తెలుపుతూ ఓటర్ అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, నాయబ్ తహసిల్దార్ అశోక్, ప్రదీప్, ఆర్ ఐ పూర్ణచందర్, సైదా, ఎలక్షన్ అధికారులు రాజేష్, కార్తీక్, తేజ, మల్లేష్, శ్రీకాంత్, హరి, బాలయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి రంగయ్య, పసుపులేటి నరేంద్ర, స్వామి, పరమేష్, సైదులు, సత్యనారాయణ, మేఘరాజు, శంకర్ రెడ్డి, స్వర్ణలత, రోహిణి, రాధిక, శ్రీధర్, తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు





**నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూముల రక్షనే లక్ష్యం**

**ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే రికవరీ చేయిస్తా**

**మునుగోడు మండల కేంద్రంలో ఆక్రమించిన ప్రభుత్వ భూముల పరిశీలన**

**తక్షణమే రికవరీ చేయాలని ఆర్డీవో, తాసిల్దార్లకు ఆదేశాలు**

**ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న ఆక్రమించుకున్న వారికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరిక**

*సంస్థాన్ నారాయణపురం, జనవరి 25, (ప్రజాజ్యోతి):*

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆక్రమణదారులను హెచ్చరించారు. శనివారం మునుగోడు మండల కేంద్రంలో సర్వే నెంబర్ 78, 359 లలో కబ్జాకు గురి అయిన ప్రభుత్వ భూములను చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు తాసిల్దార్ నరేందర్ లతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా కబ్జాకు గురి అయిన ప్రభుత్వ భూములను సర్వే చేసి వెంటనే రికవరీ చేయాలని, ఎంతటి వారినైనా వదిలిపెట్టవద్దని అధికారులకు సూచించారు. కబ్జా చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రికవరీ చేస్తూనే ఉన్న భూములకు హద్దులు నిర్ణయించి కాపాడాలని సూచించారు. మునుగోడు మండల కేంద్రంలో కబ్జాకు గురైన ఈ భూమిని రికవరీ చేసి అందులో ప్రజా అవసరాలకు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలను ఒకే చోట నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రోడ్డు నిర్మాణంలో మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# సంక్షేమ పథకాల అమలుకు పండుగ తలపించేలా ఏర్పాట్లు

**అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్**

*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 25(ప్రజాజ్యోతి):*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత (రేషన్) కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తెలిపారు.ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి,4- సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని పండుగ వాతావరణాన్ని తలపించేలా అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు.రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు.అనంతరం కలెక్టర్ సమావేశ మందిరం నుండి కలెక్టర్ వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను గ్రామంలోని ప్రముఖులను ఆహ్వానించాలన్నారు.ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఎలాంటి తప్పిదాలు,గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వేదిక,షామియానా,తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు.ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని,మధ్యాహ్నం ఒంటి




గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాల న్నారు. ఎ ంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాల న్నారు. ఒ క్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో,ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో,రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు.మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు.ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి,ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని,పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు.గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు.అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు.వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు,డి ఆర్ డి ఓ వివి అప్పారావు,సిపిఓ కిషన్,డిటిడిఓ శంకర్,డిఇఓ అశోక్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్,డిపిఓ నారాయణరెడ్డి,డీఎస్ఓ రాజేశ్వరరావు,ఏవో సుదర్శన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆగ్రోస్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

### నల్గొండ అగ్రోస్ ఎంప్లాయిస్ పై గెలుపొందిన దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్..

### బహుమతులు అందజేసిన కార్తీక్ ఎంటర్ప్రైజెస్ డీలర్ వెంకటేశ్వర్లు,కాటం గౌడ్.





**దేవరకొండ జనవరి 25 (ప్రజా జ్యోతి)**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజక వర్గం తాటికొల్లు గ్రామంలో ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. స్నేహపూర్వకంగా జరిగిన దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు నలగొండ ఆగ్రో ఎంప్లా యిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మధ్య క్రీడా పోటీలు నిర్వహించారు. రసవత్తరంగా జరిగిన క్రికెట్ పోటీలో దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గెలుపొందడం జరిగింది. ఈ క్రికెట్ పోటీలకు సహకరించిన కార్తీక్ ఎంటర్ప్రైజెస్ డీలర్ వెంకటేశ్వర్లు కాటం గౌడ్ బహుమతులను అందజేయడం జరిగింది. అలాగే ప్రథమ బహుమతి గెలుపొందిన దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్కు డీలర్ వెంకటేశ్వర్లు కార్తీక్ ఎంటర్ప్రైజెస్ వారు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గులం జాఫర్ గౌరవ అధ్యక్షులు గుండాల రాజారాం మరియు నలగొండ ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ నల్గొండ ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన కార్తీక్ ఎంటర్ప్రైజెస్ డీలర్ అయిన వెంకటేశ్వర్లు మరియు కాటన్ గౌడ్ కు దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్టు అధ్యక్షుడు కులం జాఫర్ ఉపాధ్యక్షులు ఎర్ర విజయ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నల్లగొండ ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు మరియు దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురారంలో ఘనంగా ఓటరు దినోత్సవం



**నిడమనూరు ,జనవరి 25(ప్రజాజ్యోతి):**

ఎన్నికల్లో మంచి వ్యక్తిని ప్రజా ప్రతినిధిగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కీలకమని త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీలా అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలసి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రధాన సెంటర్ వరకు ఓటు హక్కు ప్రముఖ్యతపై నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కు బాధ్యత అని అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఎంఈఓ రవి నాయక్, ఎస్ఐ వై ప్రసాద్, ఆస్ఐ సైదులు, ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## ఇళ్ల నిర్వానికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్, ఎస్ఐకి గ్రామస్తుల వినతి



**ఆలేరు, జనవరి 25 (ప్రజాజ్యోతి):**

అర్హులైన పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన నివేషణ స్థలాలలో ఇళ్ల నిర్మాణానికి సహకరించాలని ఆలేరు తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎస్సై లకు ఆలేరు మండలం బహుదూరుపేట గ్రామస్తులు వినతి పత్రాలు అందజేశారు. ఇటీవల గ్రామంలోని ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని, విషయం తెలుసుకున్న గ్రామస్తులు అనుమతులు లేని అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న వారిని అడ్డుకొని నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ తాసిల్దార్ అంజిరెడ్డి, కమిషనర్, ఎస్సై రజనీకర్ లకు వినతి పత్రాలు అందజేసినట్లు వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింలు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామసభ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కుండే సంపత్ ఉన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే గ్రామ సభలు

★ మండల బీజేపీ నాయకుడు జెనిగల శ్రీనివాస్ గౌడ్



**గరిడేపల్లి,జనవరి 25 (ప్రజా జ్యోతి):**

రాజకీయ లబ్ధి కోసమే గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాలు ఎరగా వేశారని మండల బీజేపీ నాయకుడు జెనిగల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు పథకాల దరఖాస్తులు స్వీకరిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్,కరెంట్ తప్ప మిగిలిన ఏ సంక్షేమ పథకాలు అమలుచేయలేదని,సంవత్సర కాలంలో రెండు సీజనల రైతు భరోసా ఎగొకొట్టారన్నారు. ఇంకొకసారి పథకాలకు ఆకర్షితులను చేసి ఓట్లు వేయించుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిన పన్నాగమని ప్రజలు గమనించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం పథకాలు ఆయుష్మాన్ భారత్,ఉపాధి హామీ పథకాలు వినియోగించుకోవాలన్నారు. రాబోయే స్థానిక సమస్య ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సరైన సమాధానం చెప్పాలన్నారు.

## ప్రజాస్వామ్యంలో సామాన్యుడి చేతిలో ' ఓటు ' వజ్రాయుధం...!

– ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, జనవరి 25,( ప్రజాజ్యోతి ):**

ప్రజాస్వామ్యంలో సామాన్యుడి చేతిలో ఓటు వజ్రాయుధం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని సభ్యులకు ఓటర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నాయకుల తల రాతనను మార్చేది ఓటు అని అన్నారు. ప్రజాస్వామ్యం పరిఢమిల్లాలంటే ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు పై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ చైర్మన్ భార్గవ్, కమిషనర్ ఎండి యూసుఫ్, తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి-తహశీల్దార్ కృష్ణయ్య

**నిడమనూరు,జనవరి 25(ప్రజాజ్యోతి):**

గ్రామాల్లో రేషన్ డీలర్లు సమయ పాలన పాటించాలని నిడమనూరు తహసీల్దార్ కే.కృష్ణయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ లబ్ధిధారులకు రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా చేపట్టాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మరణించిన వారి పేర్ల జాబితాను సిద్ధం చేయాలని డీలర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు ఉండి నూతన యునిట్ల కొసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని, నూతన రేషన్ కార్డులకు గ్రామాల్లో గ్రామ కార్యదర్శుల వద్ద దరఖాస్తులు అందివ్వాలన్నారు. కార్యక్రమంలో సందీప్, డీలర్ల సంఘం అధ్యక్షుడు నాగేశ్వర్ రావు ,పలువురు డీలర్లు, తదితరులు, పాల్గోన్నారు.



## ప్రజాపాలన కాదు, ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన

### బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

**నాంపల్లి,జనవరి,25(ప్రజా జ్యోతి);**

ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని,మీ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా? అని బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ విమర్శించారు. ప్రభుత్వం ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా రేవంత్ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందన్నారు.ఊరూరా తిరగబడుతున్న జనం,ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నందన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమన్నారు. పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా.? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని ప్రశ్నించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికి ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని, సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నరు. సర్కార్ చేసిన మోసాన్ని, నయవంచనను తెలుసుకున్నరనీ తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తరు. అరెస్టులు చేసి నోళ్లు మూయిస్తరు. నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నది. అడుగడుగునా ప్రశ్నిస్తున్నది. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు. ఎంత మందిని అరెస్టులు చేస్తారని నిలదీశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ రాక్షస పాలనలో విసిగి, వేసారి పోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించకముందే కళ్లు తెరవండి. ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించండని సూచించారు. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పొలగొని శ్రీకాంత్ గౌడ్, బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్, కొత్తల్ల కొండల్, మండల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

*కోదాడ టౌన్, జనవరి25 (ప్రజా జ్యోతి):*



అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలు వురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా కోటి రెండు లక్షల 66 వేల రూపాయలు. 287 చెక్కులు బాధితులకు పంపిణీ చేసినట్లుగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వర ప్రసాద్ రెడ్డి, ముసుకు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి, సుమన్ రెడ్డి, నారపురెడ్డి, శేషు, పూర్ణ, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, కనగాల వీరయ్య, గాదె వెంకన్న, గాదె రామారావు, పాలకి సురేష్, బండి చిన్న కోటయ్య, ఆయా గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ ఫుడ్ స్టాల్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

*నల్గొండ జనవరి 25 (ప్రజా జ్యోతి)*



నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్లో నూతనంగా ఏర్పాటుచేసిన స్ట్రీట్ ఫుడ్ స్టాల్ ను రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ముసాక అహ్మద్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగోని నవీన్ గౌడ్,బొజ్జ శంకర్, ఇబ్రహీం, సమద్, కరుణాకర్ రెడ్డి, ప్రదీప్ నాయక్, వంగాల అనిల్ రెడ్డి, కత్తుల కోటి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి

**--ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ త్రిపాఠి**

**--అందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**

**--స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచన**

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*



రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్గొండ మండలం, గుండ్లపల్లిలో లాంచనంగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి గుండ్లపల్లి గ్రామ పాఠశాలలో 4 ప్రభుత్వ పథకాల ప్రారంభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కోస్గిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా వర్చువల్ గా రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించేందుకు అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసినట్లుగానే నల్గొండ జిల్లాలో సైతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గుండ్లపల్లి లో ఈ నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లతోపాటు, ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ఆయా పథకాల కింద అనర్హులు రాకుండా, మరోసారి అన్ని జాబితాలను ఒక టికి రెండుసార్లు పరిశీలించాలని, ఏ ఒక్క అనర్హుడు జాబితాలో ఉండడానికి వీలులేదని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో ఎంపిక చేసిన గ్రామంలో ఈ నాలుగు పథకాలను ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని ఆదేశించారు. రైతు భరోసా కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి, రేషన్ కార్డులను తహసిల్దార్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ను ఏపీవో, ఇందిరమ్మ ఇండ్ల ను ఎంపీడీవోలు బాధ్యత తీసుకోవాలని చెప్పారు.ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,డిపిఓ వెంకయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదు

**బొల్లం అనుచిత వ్యాఖ్యలను ఖండించిన మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్**

*కోదాడ టౌన్, జనవరి25(ప్రజా జ్యోతి):*

వ్యక్తిగత దూషణలు చేస్తే సహించేది లేదు అని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వ్యక్తిగత దూషణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పరిపాలన చేసి మున్సిపల్ సిబ్బందిపై చేసిన వ్యాఖ్యలు అసహనం కలిగిస్తున్నాయని అన్నారు. మున్సిపల్ సిబ్బందిని కనీసం ఒక జీవో లేకుండా ఏ ప్రాతిపదిక మీరు తీసుకున్నారు అని ప్రశ్నించారు. వాళ్ళని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో ప్రకారం వారిని నియమించాలని ప్రయత్నం చేస్తుందని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎలా ఇచ్చారు ఎంత తీసుకుని ఇచ్చారో... ఒకే కుటుంబానికి చెందిన వారికి ఎలా ఇచ్చారోద్ మాకు తెలుసు అని అన్నారు. మీ పాలనలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఎంత ఫ్రాడ్ జరిగిందో అందరికీ తెలుసు నిరూపించమంటే చేసిన అవినీతిని నిరూపిస్తామని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1200 కోట్లతో అభివృద్ధి చేసింది అని ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉన్నది రెండు నియోజకవర్గాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విషయంలో ఎంత బేరసారాలు ఆడిన విషయం అందరికీ తెలుసు అని తెలిపారు. డబ్బులను తీసుకొని పదవులను ఇచ్చావని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను మాట్లాడి ప్రజల్లో తిరగండి అని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి సహకరించండి అని హితవు పలికారు. వ్యక్తిగత దూషణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటే.. వజ్రాయుధం..!

*హాలియా,జనవరి25(ప్రజా జ్యోతి)*

నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా హాలియా పట్టణంలోని శ్రీ శ్లోక స్కూల్ విద్యార్థులు శనివారం భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనుముల మండల తాహాసిల్దార్ రఘు విచ్చేసి మాట్లాడుతూ 18 సంలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.పరిపాలన అందించే సరియైన నాయకుడిని ఎంచుకోవాలని తెలిపారు. విద్యార్థులచే ఓటర్స్ డే ప్రతిజ్ఞ చేయించారు.పాఠశాల చైర్మన్ కుక్కల ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు యొక్క విలువను విద్యార్థులకు వివరించారు.కార్యక్రమం సందర్భంగా రిజిస్ట్రేషన్ విద్యార్థులచే నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర 4వ మహాసభకు ఎన్నికైన ఇక్బాల్

*ఆలేరు, జనవరి 25 (ప్రజాజ్యోతి):*



సిపిఎం రాష్ట్ర 4వ మహాసభ ప్రతినిధిగా ఆలేర్ పట్టణానికి చెందిన సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎన్నికయ్యారు. ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలలో ఆయన మహాసభ ప్రతినిధిగా ఎన్నిక కావడం పట్ల ఇక్బాల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల ప్రతినిధిగా ఎన్నిక కావడం పట్ల గొప్ప అనుభూతి చెందుతున్నట్లు, రాష్ట్రంలో కార్మికులు, కర్షకులు, పేదల సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేపట్టి వాటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని, పార్టీ తనపై పెట్టిన నమ్మకాన్ని అమ్ము చేయకుండా పార్టీ అమలు చేస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేస్తానని అన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం



*సంస్థాన్ నారాయణపురం, జనవరి 25, (ప్రజాజ్యోతి) :*

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండల తహసీల్దార్ ఎం కృష్ణ కోరారు. మండల కేంద్రంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు, ఉద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో ఓటు హక్కు గురించి ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి కులం, మతం, పేద, ఉన్నత వర్గాలంటూ ఉండవన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎస్సై జగన్, విద్యార్థులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో లక్ష్యాన్ని చేరాలి

**రామన్నపేట ఎస్ఐ పి. మల్లయ్య**



*రామన్నపేట జనవరి 25 ప్రజా జ్యోతి*

క్రీడా స్ఫూర్తితో లక్ష్యాన్ని చేరాలని రామన్నపేట ఎస్సై పి.మల్లయ్య అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరం జడ్పీ హైస్కూల్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం నాడు పూస బాలకిషన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ను రామన్నపేట ఎస్ఐ పి మల్లయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూస బాలమణి నరసయ్య,పూస బాలకిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, మల్లం మల్లయ్య, రుద్రాల విక్కి, కంబాలపల్లి నరేష్, పబ్బు మచ్చేందర్, కేస సాయి, కేస సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డు కలెక్టర్ చే అందుకున్న రాజశేఖర్



**రాజపేట, జనవరి 25 (ప్రజా జ్యోతి)**

రాజపేట తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా చక్కటి విధులు నిర్వర్తిస్తున్న సూదగాని రాజశేఖర్ గౌడ్ బెస్ట్ ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డు అందుకున్నారు. శనివారం 15వ, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఈ అవార్డు రాజశేఖర్ అందుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న జిల్లా అదనపు (రెవెన్యూ )కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఆర్డీవో ఇతర అధికారులు పాల్గొని రాజశేఖర్ ను అభినందించారు. రాజపేట తహసిల్దార్ దామోదర్ ఇతర అధికారులు ఉద్యోగులు, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం.గౌరవ అధ్యక్షులు పెంట రమేష్,అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు రాజశేఖర్ ను అభినందించారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు



**మునగాల జనవరి 25 (ప్రజా జ్యోతి ):–**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నూతన ఓటర్లకు మండల కేంద్రంలోని నాలుగవ అంగనవాడి కేంద్రంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు మునగాల స్థానిక ఎమ్మార్వో వెలిగొండ ఆంజనేయులు బహుమతులు అందజేశారు. అనంతరం నూతన ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులు తో పాటు మండల అధికారులు, బిఎల్వోలు సంధ్యారాణి, అనిత, శ్రీను, మాణిక్యం, మణెమ్మ, కృపారాణి, ఎల్లమ్మలు, మహిళలు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**– జెండా ఆవిష్కరణలో డబ్బికార్ మల్లేష్**



**మిర్యాలగూడ, జనవరి 25, ( ప్రజాజ్యోతి ):**

ఈనెల 25 నుంచి 28 తేదీ వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. మహాసభల సందర్భంగా శనివారం సాయంత్రం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం పై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మా ట్లాడుతూ ఈనెల 28 వరకు మహాసభలు జరుగుతాయని రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు చేపట్టిన ఉద్యమాలు పోరాటాలు చర్చిస్తామని తెలిపారు. రా ష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కో సం భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామని చెప్పారు. ఈ మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. కార్మిక, కర్షక, ఉద్యోగ నిరుద్యోగ మహిళల సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్య నారాయణ రావు, నాయకులు పాదురీ గోవర్ధన, అరుణ, మాధవరెడ్డి, పల్లా బిక్షం, శ్రీను, రామారావు, వెంకన్న, పాషా తదితరులు పాల్గొన్నారు.

# మంచి పనులు చేసే నాయకులు ప్రజల హృదయాల్లో ఉంటారు

**– ఈ ప్రాంతంలో కాలుష్యం ఎక్కువగా ఉంది, స్థానిక నాయకులు రాజీ పడొద్దు**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**






**చౌటుప్పల్ జనవరి 25 ( ప్రజా జ్యోతి ):**

మంచి పనులు చేసే నాయకులు ప్రజల హృదయాల్లో ఉంటారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్కు ఆవరణలో శనివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిస్టాన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మున్సిపల్ పాలక వర్గని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి గాంధీ గ్లోబల్ ట్రస్ట్ నిర్వాహకులు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.స్థానిక గాంధీ పార్కులో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీఏర్పాటు చేసిన స్టాళ్లను, 601గాంధీ ప్రతిమలను ప్రదర్శనలను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి 100 మంది విద్యార్థుల మధ్య ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కూర్చుని చరకా చెప్పారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే ప్రతి నిమిషం సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన భారతీయ సాంప్రదాయ ఆట మల్కం ప్రదర్శన చాలా బాగుందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో మనం ప్రాధాన్యత ఇవ్వాల్సింది ఆస్తులు, అంతస్తులకు కాదు ఆరోగ్యానికి అన్నారు. ఈ ప్రాంతంలో పొల్యూషన్ ఎక్కువగా ఉందని,పొల్యూషన్ విషయంలో స్థానిక నాయకులు రాజీ పడొద్దని ఎమ్మెల్యే తెలిపారు. నాకు ఏ పదవి వచ్చినా అది నాకు బాధ్యతే..కానీ కిరీటం కాదన్నారు.చౌటుప్పల్ పరిసర ప్రాంతాలలో రసాయన పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యం ఎక్కువగా ఉన్నందున స్థానిక నాయకులు రాజీ పడొద్దని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత నాతో పాటు మీపై కూడా ఉందన్నారు. నా రాజీనామాతో ఈ ప్రాంత ప్రజలకు మేలు జరిగిందన్నారు. ప్రభుత్వ బడుల గురించి 24 గంటలు ఆలోచిస్తున్నానన్నారు. ఉన్న సమస్యలను పరిష్కరించడానికి 24 గంటల సమయం సరిపోవడం లేదన్నారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధినే టార్గెట్ గా చేసుకొని పనిచేస్తున్నట్లుగా తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. బెల్ట్ షాపుల నిర్మూలనతో క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. పేదలకు అన్యాయం చేసే అవినీతిపరులను వదిలి పెట్టేది లేదన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ సొమ్ము, పేదల సొమ్ము జోలికి ఎవరు పోవద్దని ఎమ్మెల్యే సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, వారికి అండగా ఉండి పనిచేసే నాయకులను ప్రజలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర అధ్యక్షుడు గున్న రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మునిసిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్, కెవిపి కృష్ణారావు, చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్య రాజు, ఉజ్జిని మంజుల, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు దండ హిమబిందు అరుణ్ కుమార్, బొడిగె అరుణ బాలకృష్ణ, కొయ్యడ సైదులు గౌడ్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, ఆలే నాగరాజు, తాడూరి శిరీష పరమేష్, బత్తుల విప్లవ కుమార్, దేప రాజు, ఊడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కండ్లకు గంతలు కట్టుకొని రాజపేట మండల రైతు జేఏసీ నిరసన

**సాగునీటి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్న జేఏసీ**



**రాజపేట, జనవరి 25 (ప్రజా జ్యోతి)**

రైతుల నమ్మకాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేయవద్దని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని వెంటనే 15వ ప్యాకేజీ ద్వారా కాళేశ్వరం జలాలు రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులకు అందించాలని సాగునీటి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్గోకుల జస్వంత్ అన్నారు. శనివారం రాజపేట మండల కేంద్రంలో రైతు మండల జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద కండ్లకు గంతలు కట్టుకొని రైతులు నిరసన చేపట్టారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ ఊట్కూరి అశోక్ గౌడ్, కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బిజెపి మండల నాయకులు చిగుళ్ల బీరయ్య, గ్రామ శాఖ రైతు అధ్యక్షుడు నాగపురి పుల్లయ్య, టిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు లింగాల సీతారాములు, వెంకటేశం, కృష్ణ, బాబు, మర్యాద బాల నర్సయ్య, పోయే రాజనర్స్, అనేకమంది రైతులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు నినాదాలు చేశారు.

# అర్హులైన ప్రతి పేదవానికి పథకాలు అందిస్తాం

**–ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**మునగాల జనవరి 25 (ప్రజా జ్యోతి ):–**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులను అర్హులైన ప్రతి పేదవానికి అందిస్తామని కోదాడ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం మునగాలకు వచ్చిన ఆమెకు మునగాల మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాల్లో అర్హుల ఎంపికలో జరిగిన అక్రమాలపై వివరించడం జరిగింది. ముఖ్యంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో వ్యవసాయ కూలీలందరికీ ఈ పథకం వర్తింప చేసే విషయంలో సంబంధిత ఆఫీసర్లు అవకతవకలకు పాల్పడ్డారని మునగాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి, సామాజిక కార్యకర్త గంధం సైదులు పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కు వివరించడం జరిగింది, మునగాల లో 2023 – 24 సంవత్సరంలో మొత్తం 559 మంది 20 రోజులకు పైబడి పనిచేసిన వారే ఉన్నట్లు ఆఫీసర్లు లిస్టులో చూపించి వారిలో కేవలం 359 మందికి మాత్రమే ఈ పథకం మంజూరు అయినట్లు గ్రామ సభలో చదివారని చెప్పారు. దీనివల్ల అర్హులైన మిగతా కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలందరికీ సరియైన పద్ధతిలో పని కల్పించకపోవడం వలన,ఆఫీసర్లు చేసిన తప్పిదానికి ప్రభుత్వంపై బదనం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ఉపాధి హామీ పని చేసిన ప్రతి కూలికి ఈ పథకం కింద సహాయం అందిస్తామని జాబితాలో రానివారి లిస్టును తనకు రాసి ఇవ్వాలని చెప్పడం జరిగింది. కూలీలకు పని కల్పించని ఫీల్డ్ ఆఫీసర్ పై కఠినమైన చర్యలు తీసుకుంటామని,ఆఫీసర్లు ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆమె అన్నారు. ఎవరు భయపడవద్దని అందరికీ అండగా ఉంటానని అని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, వేనేపల్లి వీరబాబు, మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము వీధ రావు, గౌడ సంఘం అధ్యక్షులు కేవీఎన్ ప్రసాద్ , విజయ్,కాలే సామిల్, సతీష్ రెడ్డి, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

### ఏ ఎస్ఐ సురేందర్

**రామన్న పేట జనవరి 25 ప్రజా జ్యోతి**



డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని ఏఎస్ఐ సురేందర్ అన్నారు. డాన్ బోస్కో హైస్కూల్లో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాన్ బోస్కో హైస్కూల్లో పిజివి చిట్టీ బాబు, స్కూల్ ప్రిన్సిపాల్ పి ఎన్ జనార్ధన రావు,హెడ్ కానిస్టేబుల్ ఎస్.కె జానీ పాషా ,ఎస్ కృష్ణమూర్తి ,లింగస్వామి, స్కూల్ ఇంచార్జిలు హీన, విజయలక్ష్మి, ఎస్డి ఖాదీర్, పిఈటి శ్రీకాంత్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### –డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు

**హుజూర్ నగర్ జనవరి 25(ప్రజా జ్యోతి)**

యువత ప్రలోబాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు అన్నారు.శనివారం పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1&2 ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించారు. అనంతరంకళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామారావు మాట్లాడుతూ 61 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయోపరిమితిని 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి ఓటర్ల సంఖ్యను పెంచుటలో భారత ఎన్నికల సంఘం విజయవంతమైనదని, యువత తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకోవాలని ప్రజాస్వామ్య విజయానికి దోహదం చేయాలని ఓటు హక్కు ఒక మైలురాయని, ప్రతి ఒక్కరూ ఓటు




హక్కును సద్వినియోగం చేసుకోని మంచి నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు. తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.వినియోగించుకుంటామని విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు సునంద బి శ్రీనివాస్, డాక్టర్ నగేష్ ఎస్ బాలరాజు బి నాగార్జున జి .స్వాతి, పి శ్రీనివాస్, జి శ్రీకాంత్ ఏ.మాలతి వి. రాధ విద్యార్థులు పాల్గొన్నారు.

## మణికంఠ ఏజెన్సీ (యూస్డ్ వెహికల్స్) షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మునగాల జనవరి 25 (ప్రజా జ్యోతి):–**

మునగాల మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన మణికంఠ ఏజెన్సీ (యూస్డ్ వెహికల్స్) షో రూమ్ ను కోదాడ శాసన సభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వా



హకులు కొంపల్లి వీరబాబు మాట్లాడుతూ మునగాల,నడిగూడెం ,మోతే, చిలుకూరు, అనంతగిరి ,కోదాడ మండల రైతు సోదరులకు మరియు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల యూస్డ్ వెహికల్స్ అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఎడమ కాలువ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, వేనేపల్లి వీరబాబు, కాసర్ల బోస్, విజయ్, శెట్టి గిరి, అక్కినపల్లి రవి, కుక్కడపు లక్ష్మయ్య, దేవినేని నాగేశ్వరరావు, మరియు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివయ్య భౌతిక కాయానికి జానా నివాళి..!

### కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ సీఎల్పీ నేత

**హాలియా,జనవరి25 (ప్రజా జ్యోతి):**



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోణాల శివయ్య భౌతిక కాయానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు.శనివారం విషయం తెలిసిన వెంటనే ఆయన నివాసానికి జానారెడ్డి చేరుకొని పార్థి వ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చా రు. కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,కాకునూరి నారాయణ గౌడ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే.. వజ్రాయుధం..!




**హాలియా, జనవరి25 ( ప్రజా జ్యోతి )**

నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా హాలియా పట్టణంలోని శ్రీ శ్లోక స్కూల్ విద్యార్థులు శనివారం భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనుముల మండల తాహాసిల్దార్ రఘు విచ్చేసి మాట్లాడుతూ 18 సంలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకొవాలని సూచించారు.పరిపాలన అందించే సరియైన నాయకుడిని ఎంచుకోవాలని తెలిపారు. విద్యార్థులచే ఓటర్స్ డే ప్రతిజ్ఞ చేయించారు.పాఠశాల చైర్మన్ కుకడాల ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు యొక్క విలువను విద్యార్థులకు వివరించారు.కార్యక్రమం సందర్భంగా రిజిస్ట్రేషన్ విద్యార్థుల చే నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు లాంచనంగా ప్రారంభం

**నాంపల్లి,జనవరి,25(ప్రజా జ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలకు సంబంధించి ఆదివారం నాంపల్లి మండలం నేవీళ్ల గూడెం గ్రామపంచాయతీలో మధ్యాహ్నం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు అధ్యక్షతన, శ్రీయుత గౌరవ స్థానిక మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చే నాలుగు పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు లాంచనంగా ప్రారంభ కార్యక్రమం జరుపబడును. ప్రజలు ఇట్టి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణ కుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పాటి బిక్షం రెడ్డి కుటుంబ సభ్యులకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



**నార్కట్ పల్లి జనవరి 25( ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఏనుగులదొరి గ్రామానికి చెందిన క్యాన్సర్ తో బాధపడుతూ మరణించిన పాటి బిక్షం రెడ్డి మంజుల، కూతుర్లు పాటి సింధు، శ్రీజలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు& సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి، నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి، కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య వారి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి، జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి، ఏనుగుల దొరి గ్రామ శాఖ నాయకులు మాజీ వైసీపీ ఎంపీపీ శివ విష్ణు గౌడ్، గ్రామ శాఖ అధ్యక్షులు పులిజాల నర్సింగరావు، మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ పన్నాల యాదగిరి రెడ్డి، దయాకర్ రెడ్డి، సీనియర్ నాయకులు పాటిసుదర్శన్ రెడ్డి، పన్నాల శేఖర్ రెడ్డి، పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం

**నాంపల్లి,జనవరి,25(ప్రజా జ్యోతి):**

మండలంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం ర్యాలీ నిర్వహించి 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించినారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్ మాట్లాడారు. ఓటు మీ గుర్తిం పు.. ఓటు భవిష్యత్తు..ఓటు రాజ్యాంగం ఇచ్చిన ఆయుధం అని పేర్కొన్నారు. ప్ర జాస్వామ్యాన్ని బలపరచండి. దేశ, రాష్ట్ర తలరాతలను మార్చే శక్తి అభివృద్ధి బాటలో నడిపించగల శక్తి ఒక్క ఓటుకే ఉందని తెలిపారు. నూతన ఓటర్లంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది, నాయకులు, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు చేయూత

**నాంపల్లి,జనవరి,25(ప్రజా జ్యోతి):**

మండలంలోని కేతేపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నూతనంగా ఉపాధ్యాయుడిగా వచ్చిన గాదేపాక వేలాద్రి తన మొదటి వేతనంతో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మల్లికార్జున మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ సామాజిక సేవ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదులు,ఉపాధ్యాయురాలు ఫాతిమా, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు నక్క యుగేందర్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యానారాయణ, మాజీ సర్పంచ్ యాదయ్య,స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి నరేష్, ఎడ్ల కృష్ణయ్య మరియు ఈశ్వర్ పాల్గొన్నారు.



## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి

★సినిమా థియేటర్లలో తనిఖీలు

అనుమానితులని అదుపులోకి



*నల్లగొండ జనవరి 25 (ప్రజా జ్యోతి )*

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నల్లగొండ పట్టణ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా పోలీస్. రేపు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలో భాగంగా నా ర్కోటిక్ డాగ్, బాంబ్ స్క్వాడ్ ల ద్వారా నల్లగొండ పట్టణ పరిధిలోనీ జన సాంద్రత అధికంగా ఉన్న రద్దీ ప్రదేశాలైన బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, లార్జ్ లు, గవర్నమెంట్ ఆఫీసులు , సినిమా థియేటర్లలో తనిఖీలు నిర్వహిం చి అనుమానితులని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరుగుతుంది .

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆటవస్తువులు పంపిణీ



*చిట్యాల జనవరి 25 (ప్రజాజ్యోతి ):*

నల్గొండ జిల్లా, చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోనీ విద్యార్థులకి చిట్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10వేల రూపాయల విలువ చేసే ఆట వస్తువుల సామాగ్రినీ డిస్టిక్ చైర్ పర్సన్ యూత్ ఎంపవర్మెంట్ అండ్ ట్రైనింగ్స్ మదన్మోహన్ సొంత నిధులతో అందజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ స్పోర్ట్స్ కిట్టు విద్యార్థులు ఉపయోగించుకొని శారీరకంగా మానసికంగా అన్ని రంగాలలో ముందు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎఫ్ ఆమంచి రాజలింగం, జోన్ చైర్పర్సన్ చిలుకూరి రామకృష్ణ,జిల్లా కోఆర్డినేటర్ కోడె సతీష్ కుమార్, డిస్టిక్ చైర్పర్సన్ గట్టు అశోక్ రెడ్డి,చిట్యాల లైయన్స్ క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్,జాయింట్ కార్యదర్శి పంతంగి కరుణాకర్ గౌడ్,పొన్నం లక్ష్మయ్య గౌడ్,కంభంపాటి సతీష్,మునుగోటి స్వామి,పాఠశాల హెచ్.ఎం శంబయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నక్క స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం

ఎంజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్

*నల్గొండ, జనవరి 25 (ప్రజాజ్యోతి )*

సామాజిక ఉద్యమ నేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ హర్షం వ్యక్తం చేశారు.అనగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం గత 30 ఏళ్లుగా ఎన్నో పోరాటలు నిర్వహించిన మందకృష్ణ మాదిగకు అవార్డును ప్రకటించడంతో పోరాటలకు గుర్తింపునిచ్చినట్లు అయిందని పేర్కొన్నారు.

## నేడు సంక్షేమ పథకాలు అమలు ప్రారంభం

*నిడమనూరు ,జనవరి 25(ప్రజాజ్యోతి ):*

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయడానికి నిడమనూరు మండలంలోని తుమ్మడం, త్రిపురారం మండలంలోని కంపాలపల్లి గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాలుగా అధికారులు ఎంపిక చేశారు. నేడు గణతంత్రం ధినోత్సవం సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు అధికారులతో పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాల్లో ప్రారంభించనున్నారు

# జాతీయ రోడ్డు భద్రత మహోత్సవ అవగాహనా సదస్సు

**రామన్నపేట డాన్ బొస్కో హైస్కూల్ లో కార్యక్రమం ఏర్పాటు.**

**ముఖ్య అతిథులు గా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్.**

**హాజరైన మండల విద్యాధికారులు జ్యోతి మరియు శ్రీనివాస్ రెడ్డి.**

**నిర్వహించిన స్కూల్ కరస్పాండెంట్ పిజివి చిట్టీబాబు.**

*రామన్న పేట, జనవరి 25 ప్రజా జ్యోతి.*



వాహనదారులు రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భువనగిరి జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలోని డాన్ బోస్కో హైస్కూల్ కరస్పాండెంట్ పిజీవి చిట్టిబాబు అధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్, రామన్నపేట మండల విద్యాధికారి జ్యోతి మరియు డిప్యూటీ ఏంఈవో శ్రీనివాస్ రెడ్డి లు హాజరైనారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నెల రోజులుగా నిర్వహిస్తున్న భద్రత వారోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు, వాహనాలు ఎక్కి దిగేటప్పుడు, రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్లేటప్పుడు, సైకిల్ లపై వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులతో పాటు ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ ఉన్నవారు మాత్రమే డ్రైవింగ్ చేయాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడిన వారికి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు లైసెన్స్ తో పాటు హెల్మెట్ కూడా తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు 18 సంవత్సరాల నుండి లైసెన్స్ లేనివారు మీసేవ సెంటర్లలో స్లాట్ బుక్ చేసుకొని కార్యాలయాలకు వచ్చి లైసెన్సులు పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ వారోత్సవాలు నెల రోజులపాటు కొనసాగుతాయని ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్తలు సంబంధిత డిపార్ట్మెంట్ వారు పాల్గొని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా తోడ్పడుతూ చేయాలని తెలియజేశారు కార్యక్రమం అనంతరం మహోత్సవ హాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి విద్యార్థులు ర్యాలీగా సుభాష్ సెంటర్ వరకు వెళ్లి మండల కేంద్రంలోని వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా విద్యార్థులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ పి మల్లయ్య, మరియు పోలీస్ సిబ్బంది హాజరైనారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పి ఎన్ జనార్దన్ రావు,ఇన్చార్జిలు హీన ,విజయ లక్ష్మి ,ఎస్ డి ఖదీర్ ,పిఈటి శ్రీకాంత్, బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తాను బిజెపిలో ఉంటే రాష్ట్రంలో బిజెపి గెలిచేది

**మంత్రి పదవి ముఖ్యం కాదు మునుగోడు ప్రజలే ముఖ్యం**

**మంత్రిని కావాలంటే బిజెపి నుంచి ఎల్బీనగర్ లో పోటీ చేసే వాడిని**

**అదృష్టం ఉంటే మంత్రి పదవి అదే వస్తుంది**

**మునుగోడు అభివృద్ధికే కట్టుబడి ఉన్నాను**

**సంచలన వ్యాఖ్యలు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

*సంస్థాన్ నారాయణపురం, జనవరి 25, (ప్రజాజ్యోతి ) :*



తాను బిజెపి లోనే ఉంటే రాష్ట్రంలో బిజెపి గెలిచి అధికారంలోకి వచ్చేదని మునుగోడు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి పై వస్తున్న ప్రచారంపై హాట్ కామెంట్స్ చేశారు. రాజగోపాల్ రెడ్డి చేసే రాజకీయ వ్యాఖ్యలు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి. గత సంవత్సరం కాలంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై పలు ఊహాగానాలు చెలరేగుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో మంత్రివర్గం విస్తరణ జరుగుతుందని పలుమార్లు ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తూనే సంచలన వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. శనివారం మరో మారు చౌటుప్పల్ లో జరిగిన సమావేశంలో మంత్రి పదవి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి కావాలనుకుంటే నాడు బిజెపిలోనే ఉండి ఎల్బీనగర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే వాడినన్నారు. అప్పుడు తప్పనిసరిగా మంత్రిని అయ్యేవాడినని ప్రకటించి తాను బిజెపిలో ఉండి ఉంటే అధికారంలోకి వచ్చేదని వివరించారు. కానీ తాను మాత్రం మునుగోడు ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరి ఇక్కడి నుంచి పోటీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకే తాను కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి పై చేసిన సంచలన వ్యాఖ్యలతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో సంచలనంగా మారింది. తనకు మంత్రి పదవి ఇవ్వడం మునుగోడు ప్రజల కోరికేనని రాజగోపాల్ రెడ్డి తన వ్యాఖ్యలతో స్పష్టం చేశారు.

## నేరాన్ని ద్వేషించు కానీ నేరస్థున్ని కాదు

**–న్యాయమూర్తులు సురేష్, మారుతి ప్రసాద్**

*హుజూర్ నగర్ జనవరి 25(ప్రజా జ్యోతి )*





నేరాన్ని ద్వేషించాలి తప్ప నేరస్తుడిని కాదని హుజూర్ నగర్ ఇన్చార్జి సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం స్థానిక సబ్ జైలు నందు జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. జైలులో ఉన్న ఖైదీలకు విద్య, వైద్య, భోజన, వసతి సదుపాయాలు ఉంటాయని అవి సక్రమంగా ఖైదీలకు చేరకపోతే వెంటనే స్థానిక న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన ఖైదీలకు సూచించారు. కేసు విచారణ సమయంలో జైలులో ఉన్న ఖైదీలను పోలీస్ ఎస్కార్టుతో కోర్టులో హాజరు పరచవలసి ఉంటుందని దాన్ని విస్మరించవద్దని ఆయన జైలు అధికారులు కోరారు. జైలులో 90 రోజులకు మించి నిర్బంధంలో ఉన్నట్లయితే ఆ కేసులో దర్యాప్తు సంస్థలు తమ దర్యాప్తును పూర్తి చేసి చార్జిషీట్ న్యాయస్థానంలో దాఖలు చేయనట్లయితే అట్టి ఖైదీలు నేరంతో సంబంధం లేకుండా బెయిలు పొందటానికి అర్హులన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ స్వతహాగా న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదీలకు న్యాయ సేవా అధికార సంస్థ తరఫున ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. తప్పులు చేసి జైలుకు రావడం విచారకరమని ఈ పరిణామాలతో కుటుంబం చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఏదైనా పని చేసే ముందు విచక్షణతో ఆలోచించాలని ఆవేశాన్ని తగ్గించుకోవాలని ఆయన ఖైదీలను సూచించారు. అనంతరం ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్, కోదాడ బార్ అసోసియేషన్ ల సభ్యులు సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు ప్రదీప్తి, దీపిక, హేమలత, దుర్గా, శిల్ప, క్రాంతి, చనగాని యాదగిరి, నాగేష్ రాథోడ్, ఒట్టికూటి అంజయ్య, సైదా హుస్సేన్, రమణారెడ్డి, వెంకటరెడ్డి, రామ లక్ష్మారెడ్డి, మద్దుల నాగేశ్వర రావు, రమేష్, నాగపాష, మందా వెంకటేశ్వర్లు, వెంకటాచలం, దొడ్డ శ్రీధర్, నాగరాజు, నాగూర్ భాష, జైల్ సూపరింటెండెంట్ మంగ్తా నాయక్, జైల్ వార్మంత్రి ప్రగడ సీతారామచంద్రరావు, న్యాయశాఖ, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయండి

*నకిరేకల్, జనవరి 25 (ప్రజా జ్యోతి)*



నేటి నుండి 28 వరకు సంగారెడ్డి లో జరిగే సిపిఐ( ఎం) తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రద చేయాలని కోరుతూ శనివారం పట్టణంలోని నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ జెండా ను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల జెండావిష్కరణ చేసి మాట్లాడారు.కమ్యూనిస్టు పార్టీ నిరంతరము పేద ప్రజలు, కార్మికుల, ఉద్యోగుల కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ అని అన్నారు. ప్రజల ప్రజాస్వామ్యం లౌకిక విధానము సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం ఈ మహాసభలను జయప్రదం చేయడానికి కేంద్ర, రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారు. ఈ మహాసభలో రాష్ట్రంలో ఆర్థిక సామాజిక అంశాలు కార్మికులు కర్షకులు, పేదలు, మహిళలు ఉద్యోగులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని దివాల తీయించాయి. విద్య వైద్యము సామాన్యులకు అందని ద్రాక్షలాగా మారిందని విమర్శించారు. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయి ప్రజలు చెమటోడ్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వము పెద్దపెద్ద కార్పోరేట్ సంస్థలకు ఆదాని అంబానీ లాంటి వారికి కారు చౌకగా అమ్మేస్తుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ సంస్థలను రక్షణ కోసం సిపిఎం ఎల్లప్పుడు ఉద్యమిస్తుందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను చట్టాలను లేబర్ కోడు పేరుతో కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీలంగా పోరాడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తున్నదని, ప్రజా సమస్యలపై ప్రజలను సంఘటిత పరుస్తూ లౌకిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకై, అవినీతి అధిక ధరలు నిరుద్యోగం కు వ్యతిరేకంగా కార్మిక రైతాంగ హక్కుల రక్షణ కోసం కనీస వేతనాల కోసం నిరంతరం పోరాడుతున్నది సిపిఎం అని అన్నారు. ఈ కార్యక్రమములో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, పార్టీ మండల కమిటీ సభ్యులు చెన్న బోయిన నాగమణి, ఒంటె పాక కృష్ణ, గింజల లక్ష్మి, సాగుంట్ల నరసింహ, గురుజ స్వరూప, ఆదిమల్ల ప్రవీణ్, షాబాద్, బిక్షం రెడ్డి, ఆదిమల్ల శ్రీను, ఒంటెపాక జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ ఆ లైన్ మెంట్ మార్చకపోతే మరో ఉద్యమం తప్పదు

**మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

**కలెక్టరేట్ వద్ద త్రిబుల్ ఆర్ రైతుల మహా ధర్నా.**

**పాల్గొన్న బిజెపి ఎంపీ లక్ష్మణ్,**

**మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి.**

**బైపాస్ రోడ్ పై బైఠాయించిన శేఖర్ రెడ్డి.**

**పోలీసులకు,నాయకుల మధ్య తోపులాట..**

*భువనగిరి,జనవరి 25 (ప్రజాజ్యోతి)*



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు,శనివారం త్రిబుల్ ఆర్ రైతులు మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బిజెపి ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, బిఆర్ఎస్ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి ధర్నా కార్యక్రమానికి హాజరయ్యారు. కలెక్టరేట్ లోపలికి పోలీసు వలయాన్ని దాటుకొని వెళ్లేందుకు త్రిబుల్ ఆర్ రైతులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన నిర్వాసితులతో కలిసి హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై పది నిమిషాల పాటు మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి బైఠాయించారు. జాతీయ రహదారి రెండు వైపులా బైటాయించడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. అనంతరం రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. ప్రియాంక గాంధీ తో బహిరంగ సభలో హామీ ఇప్పించి ఇప్పుడు మాట మార్చడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సరికాదన్నారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మారుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ భూ నిర్వాసితులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడ్స్ వెహికల్స్ లో ప్యాసింజర్స్ నిషేధం

**ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం**




*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 25(ప్రజాజ్యోతి):*

ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద గూడ్స్ వెహికల్స్ లో ప్యాసింజర్స్ తరలించకూడదని అనే అంశంపై వాహన చోధకులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.గూడ్స్ వెహికల్స్ లో ప్యాసింజర్లను తరలిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతీ ఒక్కరూ వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ను తప్పకుండా ధరించాలన్నారు.మైనర్ లకు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు.నియమాలను పాటించకుండా వాహనాలను ఓవర్ టేక్ చేయరాదని చెప్పారు.పాదచారులు జీబ్రా క్రాసింగ్ లైన్ల మీదుగా మాత్రమే రోడ్డు దాటాలని తెలిపారు.మోటార్ వెహికల్ యాక్ట్ రూల్స్ ప్రకారం విధులు సక్రమంగా పాటించాలని సూచించారు.

## బెస్ట్ రిపోర్టర్గా అవార్డు అందుకున్న పేర్ల మహేష్

**–ఉమ్మడి నల్లగొండ మనం పేపర్ బెస్ట్ పనితీరును కనబర్చిన పేర్ల మహేష్**



*దేవరకొండ,జనవరి 25(ప్రజా జ్యోతి )*

ఉమ్మడి నల్లగొండ జిల్లా రిపోర్టల సమావేశం నల్లగొండ పట్టణం మనం న్యూస్ కార్యాలయం లో మనం న్యూస్ జిల్లా స్టాపర్ ఎండి సయ్యద్ ఆధ్వర్యంలో బెస్ట్ పని తీరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వార్తలలోనూ, యాడ్స్ సేకరించడంలోను ఉత్తమ ప్రతిభ కనబర్చిన దేవరకొండ నియోజకవర్గం మనం పేపర్ జర్నలిస్ట్ పేర్ల మహేష్ మనం న్యూస్ తెలంగాణ స్టేట్ బ్యూరో శ్రీనివాసులు చేతులమీదుగా బహుమతిని అందుకున్నాడు..ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ జిల్లా స్టాపర్ ఎండి సయ్యద్ నేత్రత్వంలో ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు..నేను వ్రాసిన వార్తలను మనం పేపర్ లో ప్రచురించడం వలన నాకు మంచి పేరు సంపాదిపెట్టినది అన్నారు.. నా ప్రతిభ గమనించి నాకు అవార్డు ఇచ్చిన మనం పేపర్ యాజమాన్యంకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనం న్యూస్ తెలంగాణ స్టేట్ బ్యూరో శ్రీనివాసులు సూర్యాపేట జిల్లా స్టాపర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ



*నకిరేకల్, జనవరి 25 (ప్రజా జ్యోతి)*

ఇటివల ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఇంటి వద్ద విశ్రాంతి తిసుకుంటున్న మండలంలోని పాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నమయ్య ను శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ ఎలిజాల నాగరాజు, కల్లెపల్లి విజయ్ కుమార్, గణేష్, దయాకర్, మధు, రాజశేఖర్, సతీష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

**విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న పూల నాగయ్య**

**ప్రమాణం చేస్తున్న విద్యార్థులు**



*ఆలేరు, జనవరి 25 (ప్రజాజ్యోతి):*

జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఆలేరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం, ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య, ముఖ్యఅతిథి మంద సోమరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకొని దేశ పౌరునిగా, ఎన్నికలలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఓటు యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ విద్యార్థులతో ప్రమాణం చేపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, అధ్యాపక బృందం బాలలక్ష్మి, గోపి, శ్రీకాంత్, పద్మారావు, అనూష, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు చంద్రకుమార్, అనిల్ తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడ పోటీలో సూర్యాపేట విద్యార్థులకు పతకాలు



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 25(ప్రజాజ్యోతి):*

2024-25 సంవత్సరమునకు గాను ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించి ప్రభుత్వ పాలిటెక్నిక్ నాగార్జునసాగర్ లో జనవరి 23,24 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించడం జరిగింది.ఇందులో ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ సూర్యాపేటకు చెందిన 45మంది విద్యార్థినులు పాల్గొన్నారు. క బ డ్డీ, కోకో, వాలీబాల్, బ్యాడ్మింట న్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్,లాంగ్ జంప్,హై జంప్,ట్రిపుల్ జంప్,చెస్,షాట్ పుట్,100 మీ,200 మీ,400 మీ,4x400మీ,800 మీ,1500 మీ.రన్నింగ్,ప్రతి క్రీడా అంశంలోనూ బహుమతులతో పాటు ఉమ్మడి జిల్లా స్థాయి చాంపియన్ షిప్ అవార్డు గెలుచుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ల్ సుజాత మాట్లాడుతూ విజేతలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.తదుపరి రాష్ట్రస్థాయి క్రీడలలో విద్యార్థినిలు మంచి ప్రదర్శన చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి వెంకటేశ్వరరావు,రాజేశ్వరరావు,వజ్రయ్య,ఫిజికల్ డైరెక్టర్ రుబీన,మధుబాబు,మానస,సంతోష్ కుమార్,రవీందర్ నాయక్,రమాజ్యోతి,సరిత,వాల్య,సుజాత మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీలో ప్రచారం నిర్వహిస్తున్న నీలం పద్మ

### అల్కా లంబాకు బాసటగా అండదేస్తున్న నీలం పద్మ

### బూతులలో పర్యటిస్తూ ప్రజలను కలుసుకుంటున్న నీలం పద్మ



**ఆలేరు, జనవరి 25 (ప్రజాజ్యోతి):**

త్వరలో ఢిల్లీలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి విజయం తధ్యమని కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. శనివారం దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కల్కాజి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబ గెలుపు కోరుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మొగిలి సునీత ఆధ్వర్యంలో మల్కాజి నియోజకవర్గ 64, 75 బూతులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటరుకు విజ్ఞప్తి చేస్తూ నీలం పద్మ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కోఆర్డినేటర్ నీలం పద్మ, మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ ఆర్ లక్ష్మి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నిర్మలారెడ్డి, సుగుణ, అంజలి, రఫియా, రజిత, సంతోష, రూప, ఎస్ కే జాన్, పూనం ఠాకూర్, పుష్ప కటోజ్ తదితరులున్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు నమోదు చేసుకోవాలి

### నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### ప్రజాస్వామ్య సాంప్రదాయాలను



**నల్గొండ జనవరి 25 (ప్రజా జ్యోతి)**

జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ సూచనలతో యస్.బి డీఎస్పీ రమేష్ అధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు నమోదు చేసుకొని ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని మన దేశ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ,ప్రజాస్వామ్య సాంప్రదాయాలను,స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం,భాష లేదాఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఏ.ఓ శ్రీనివాస్, ఆర్.ఐలు సూరప్ప నాయుడు,సంతోష్, శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక.

### అధ్యక్ష కార్యదర్శులు పుట్టల విద్యాసాగర్, కాసుల నరేష్



**ఆలేరు, జనవరి 25 (ప్రజాజ్యోతి):**

ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) మండల కమిటీ ఎన్నిక శనివారం ఆలేరు పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగింది. ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో 36వ మండల మహాసభ కాసుల నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్ష కార్యదర్శులుగా పుట్టల విద్యాసాగర్, కాసుల నరేష్, ఉపాధ్యక్షులుగా మధ్యల సాయి గణేష్, జూపల్లి సంగీత్, సహాయ కార్యదర్శులుగా వద్దేమాన్ బాలరాజు, కంతి విక్రం, కమిటీ సభ్యులుగా మొగిలి పాక నిరంజన్, చింతకింది మల్లికార్జున్, బి చాణక్య, దూడల అరవింద్, కందుల నాగరాజు, కాముని ప్రణయ్, సాయిని కళ్యాణ్, కో ఆప్షన్ సభ్యులుగా ఇద్దరు ఎన్నికలగా, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, మాజీ నాయకుడు ధూపాటి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగాల పేరిట బురిడీ... 45 లక్షల స్వాహా...!

– నకిలీ జాయినింగ్ ఆర్డర్ కాపీలతో బాధితులకు టోకరా

– తమ డబ్బులు ఇవ్వాలంటూ నిలదీస్తే చంపుతామంటూ నిందితుల బెదిరింపులు

– పోలీసులను ఆశ్రయించిన బాధితులు ఇద్దరు నిందితుల పట్టివేత

– పరారీ లో ప్రధాన నిందితుడు, మరికొందరు

– వివరాలు వెల్లడించిన డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, జనవరి 25,( ప్రజాజ్యోతి ):**

ఈజీగా డబ్బు సంపాదించేందుకు పక్కాగా స్కెచ్ వేశారు కేటుగాళ్లు... గ్రామీణ ఉద్యోగ సేవా కేంద్రం అంటూ... పెద్ద పెద్ద బోర్డులతో ఆఫీస్ ఏర్పాటు చేసి.... ఉద్యోగ వేటలో ఉన్న నిరుద్యోగులను టార్గెట్ చేసుకున్నారు.... జాబులిప్పిస్తామంటూ లక్షల్లో వసూలు చేశారు.... నకిలీ జాయినింగ్ ఆర్డర్ కాపీలు కూడా అంటగట్టారు.... కానీ నెలలు గడుస్తున్నా ఉద్యోగానికి పిలుపు రాకపోవడంతో..... తాము మోసపోయామని తెలుసుకున్న బాధితులు తామిచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ నిలదీయడం తో... చంపుతామంటూ బెదిరిస్తున్నారని లబోదిబోమంటూ బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో... పోలీసులు రంగంలోకి దిగారు....ఇరువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.కీలక నిందితుడితో సహా మరికొందరు పరారీలో ఉన్నారు. పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాదులో నివాసం ఉంటున్న ప్రధాన నిందితుడు ఖాసీం, హైదరాబాదుకు చెందిన ఎడ్ల చంద్రయ్య,ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల పట్టణానికి చెందిన రాసపుత్ర రాఘవేందర్ అలియాస్ రాజు, మిర్యాలగూడ పట్టణానికి చెందిన రాళ్లపల్లి శ్రీధర్, రాళ్లపల్లి సత్యనారాయణ, పార్వతమ్మలు ముఠాగా ఏర్పడి మిర్యాలగూడ పట్టణంలో గ్రామీణ ఉద్యోగ సేవా కేంద్రం అంటూ కార్యాలయం ప్రారంభించారు. ఔట్సోర్సింగ్, ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ప్రచారం చేసుకున్నారు. మహబూబ్ నగర్, రంగారెడ్డి, సూర్యపేట మిర్యాలగూడ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగులు వారి మాటలు నమ్మి సంప్రదించారు. హోంగార్డ్ జాబ్ ఇప్పిస్తామంటూ మిర్యాలగూడ పట్టణం సుందర్ నగర్ కు చెందిన వేముల వంశీ, రంగారెడ్డి జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ కు చెందిన సంగరమోని శ్రీనివాసులు, సంగరమోని హనుమంతు, మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం జంగం రెడ్డి పల్లె కు చెందిన కుందేటి శ్రీహరి లకు హోంగార్డు జాబ్ ఇప్పిస్తామంటూ ఒక్కొక్కరి నుండి ఆరు లక్షలు వసూలు చేశారు. మిర్యాలగూడ పట్టణం బంగారిగడ్డ కు చెందిన వేమూరి రేణుక కు కేవీఎమ్ జాబ్ ఇప్పిస్తామంటూ 4.50 లక్షలు, తాళ్లగడ్డ కు చెందిన ఖమ్మంపాటి పుష్పలత వద్ద అటెండర్ జాబ్ ఇప్పిస్తామంటూ 1.10 లక్షలు, సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం, సజ్జాపురం తండా కు చెందిన రావూరి నాగరాజు వద్ద రైతు రుణాల రికవరీ ఏజెంట్ ఉద్యోగం అంటూ 1.30 లక్షలు, నల్లగొండ జిల్లా కనగల్ మండలం పగిడిమర్రి గ్రామానికి చెందిన సంపత్ రెడ్డి వద్ద మ్యాన్ పవర్ ఏజెన్సీ ఇస్తామంటూ 2.50 లక్షలు, మాడుగుల పల్లి మండలం, మాసినపల్లి కి చెందిన పగిళ్ల శంకర్ వద్ద కంప్యూటర్ ఆపరేటర్ జాబ్ అంటూ 7 లక్షలు వసూలు చేసినట్లు డిఎస్పి వెల్లడించారు. హోంగార్డు ఉద్యోగానికి నిందితులు నకిలీ నియామక పత్రం కూడా ఇవ్వడంతో ఉద్యోగానికి జాయిన్ అయ్యేందుకు వెళ్లిన బాధితులకు నిరాశ ఎదురయ్యింది. దీంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు తాము చెల్లించిన డబ్బులు తిరిగి ఒత్తిడి చేయడంతో నిందితులు డబ్బులు ఇయ్యక పోగా చంపుతామంటూ బెదిరిస్తున్నారని ఆందోళన చెందిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన వేముల వంశీ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బురిడీ బాగోతం వెలుగులోకి వచ్చింది. నిందితుల కోసం వలపన్నిన పోలీసులు మిర్యాలగూడ కార్యాలయానికి వచ్చిన రాఘవేందర్, శ్రీధర్ లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 1.50 లక్షల నగదు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. బాధితుల నుండి తీసుకున్న డబ్బులు 50,000 చొప్పున తాము తీసుకొని మిగిలిన సొమ్మంతా కాశీంకు అప్పగించినట్లు నిందితులు తెలిపారన్నారు. కీలక నిందితున్ని పట్టుకుంటే మరికొన్ని నేరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని డిఎస్పి అన్నారు. పరారీలో ఉన్న మిగిలిన నలుగురి కోసం ప్రత్యేక టీమును ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా ఛేదించిన వన్ టౌన్ ఇన్చార్జి సిఐ పి. నాగార్జున, ఎస్సై సైదిరెడ్డి , సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు.

# చిట్యాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**చిట్యాల జనవరి 25 ప్రజా జ్యోతి**

చిట్యాల మున్సిపాలిటి అభివృద్ధి కి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ. 12.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మంచి నీటి సరఫరా ట్యాంకుల నిర్మాణ పనులకు, రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులను శనివారం శంకుస్థాపన చేశారు.

### పురపాలక పాలకవర్గం వీడ్కోలు సమావేశం

### వారికే ప్రజల మద్దతు లభిస్తుంది: ఎమ్మెల్యే వేముల






ప్రజల బాధల్లో, సుఖాల్లో పాలుపంచుకున్నప్పుడే ఆ నాయకునికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల పురపాలిక పాలకవర్గం వీడ్కోలు సమావేశం శనివారం జరిగింది. మున్సిపల్ ఛైర్మన్ చిన్న వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విలువలతో కూడిన వ్యక్తిత్వం గల రాజకీయ నాయకులకు మాత్రమే ప్రజల మద్దతు ఎల్లప్పుడూ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో,కమిషనర్ వీరేందర్,చిట్యాల ఏఎంసీ ఛైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ కురెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ,జమండ్ల జయమ్మ శ్రీనివాస్ రెడ్డి,జడల పూలమా చిన్న మల్లయ్య యాదవ్, పందిరి గీతా రమేష్,జిట్ట పద్మ బొందయ్య, బెల్లి సత్తయ్య,సిలువేరు మౌనిక శేఖర్,రెముడల లింగస్వామి,కో ఆప్షన్స్ సభ్యులు పాటి మాధవరెడ్డి,రుద్రవరం పద్మ యాదయ్య,మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఎంపీసీ ఛైర్మన్ కాటన్ వెంకన్న, వెలిమినేడు పిఏసిఎస్ ఛైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి,కనకదుర్గ దేవాలయం ఛైర్మన్ మారగోని ఆంజనేయులు,ఎద్దులపురి కృష్ణ,వనమా వెంకటేశ్వర్లు, ఏర్పుల పరమేష్,బొబ్బలీ రామిరెడ్డి,చేర్కుపల్లి శ్రీశైలం,కుక్కల మోహన్, గౌడ్,లారీ అసోసియేషన్ అధ్యక్షులు జగిని బిక్షం రెడ్డి,జిట్టా చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు

# నిర్లక్ష్యం, నిరసనలు, నిర్బంధా లతో కాంగ్రెస్ పాలన : మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సునీత

**ఆలేరు, జనవరి25(ప్రజాజ్యోతి ):**

ఆలేరు మండల కేంద్రంలోని రహదారి బంగ్లా లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బిఆరెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ నాయకులను చూస్తే దడ పుడుతోందని అన్నారు. కెసిఆర్ ప్రకటిత ట్యాగ్ లైన్ నీల్లు, నిధులు, నియామకాలు అయితే కాంగ్రెస్ అప్రకటిత ట్యాగ్ లైన్ నిర్లక్షం, నిరసనలు, నిర్బంధాలతో ప్రజలను భయపెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే అభివృద్ధి ఏమో కానీ రాష్ట్ర అభివృద్ధి దిన దినం పాతాళానికి పోయే పరిస్థితి వచ్చిందని సునీత అన్నారు. గురుకులాలలో వసతులు సరిగ్గా లేక ఎంతో మంది విద్యార్ధులు అస్వస్థతకు గురై ఆస్పత్రిపాలై చనిపోయారని, విద్యా వైద్యం పై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ప్రజా పాలన పేరుతో గ్రామ సభల్లో ప్రజలకు సమాధానం చెప్ప లేక అధికారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని కొన్నిచోట్ల అధికారులపై దాడులు కూడా జరుగుతున్నాయని విమర్శించారు.పదమూడు నెలలుగా రైతులకు రెండు దపాలు వచ్చే రైతు బందు ఇయ్యకుండా రైతుల పట్ల నిర్లక్ష్యం చేశాడని, రేషన్ కార్డులను మీ ఇష్టం వచ్చిన వారికి కాకుండా అర్హత ఉన్న వారందరికీ ఇవ్వాలని గొంగిడి సునీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ధైద నాగరాజుకి నేతాజీ సుభాష్ చంద్రబోస్ లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు పురస్కారాల ప్రదానోత్సవం

**నార్కట్ పల్లి జనవరి 25( ప్రజా జ్యోతి )**



కొమ్మోరి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సావిత్రిబాయి పూలే మహిళా లెజండరీ అవార్డులు,నేతాజీ సుభాష్ చంద్రబోస్ పురస్కారాల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఫౌండేషన్ ఛైర్మన్ డా.కె.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణా తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఛైర్మన్ డా.పితాని రామకృష్ణగౌడ్,భారత స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షులు కళారత్న డా.బిక్కి కృష్ణ,డి.సి.పి.రామదాస్ తేజావత్,వల్లరి ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్ట్ కోటేశ్వరరావ్,సంఘ సేవకులు జయపాల్,రెవరెండ్ శ్యామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.వివిధ రంగాలలో విశిష్ట సేవలు చేసిన సేవామూర్తులను గుర్తించి డా.కె.శ్రీనివాస్ మహాత్ముల పేరుతో పురస్కారాలు ప్రదానం చేయడం ఆతని అంకిత సేవాభావానికి నిదర్శనమని రామకృష్ణగౌడ్ అన్నారు. ఈ సేవ కార్యక్రమం లో ధైద నాగరాజు గారు చేసే సేవ వెలకట్టలేనిది నిరుపేదలకు,నిస్సహాయులకు ప్రతిరోజూ మధ్యాహ్నం 100 మందికి రుచికరమైన ఉచిత భోజనం పెట్టి 100ల మంది ఆకలి తిరుస్తున్నాడు.మరియు ఆపదలో ఉన్న వ్యక్తులకు రక్తం ఇప్పిచ్చి ప్రాణాలను కాపాడుతున్నాడు,ఇతను చేసే సామాజిక సేవలకు నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు అని కొనియాడారు. సమాజ సేవలో కొమ్మోరిచారిటబుల్ ట్రస్ట్ నిరంతరాయంగా కృషిచేయడం అభినందనీయమని వక్తలు కొనియాడారు, నలభైఐదు మందికి నేతాజీ పురస్కారాలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.

# సొంత ఖర్చులతో వీధిలైట్స్

### మాజీ వార్డు సభ్యులు వద్త్య రమేష్

**నాంపల్లి,జనవరి,25 (ప్రజా జ్యోతి ):**



మండలంలోని రాందాస్ తండ గ్రామంలో గత కొంతకాలంగా వీధిలైట్లు లేక రాత్రి సమయంలో పిల్లలు, పెద్దలు బయటకు వెళ్లాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రజా ప్రతినిధులు సర్పంచులు లేక ఎవరిని అడగాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇన్చార్జి అధికారులను అడిగితే ఫండ్స్ లేక వీధిలైట్లు వేయించలేకపోతున్నామని అన్నారని స్థానికులు తెలిపారు. ఇట్టి విషయం గమనించిన స్థానిక మాజీ వార్డు సభ్యులు వద్యా రమేష్ తన సొంత ఖర్చులతో వీధిలైట్లు వేయించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చీకట్లో పాదచారులు నడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానికులు వీధిలైట్లు వేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# 30న ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

**ఆలేరు, జనవరి 25 (ప్రజాజ్యోతి ):**

ఈనెల 30న ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్సు సౌజన్యంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలు విలేకరులకు తెలిపారు. ఈ ఈ జాబ్ నెలలో సాఫ్ట్వేర్, బీపీఓ, ఈ కామర్స్, ఆర్థిక సేవలు, ఆరోగ్య సేవలు వంటి రంగాలకు సంబంధించి సుమారు 15 కంపెనీలు ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఇంటర్, డిగ్రీ అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు రెజ్యూమ్, పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ హేమల తో పాటు ఆధార్, పాస్పోర్ట్ సైజు ఫోటోలతో హాజరు కావాలని, ఎటువంటి రుసుము అవసరం లేదని తెలిపారు.

# ఓటర్ దినోత్సవం సందర్భంగా సాయి గూడెంలో ముగ్గుల పోటీలు

### ముగ్గులను వేస్తున్న యువతులు





**ఆలేరు, జనవరి 25 (ప్రజాజ్యోతి ):**

జనవరి 25 ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయాన్ని నేతగా వ్యవహరించిన విశ్రాంత ఉపాధ్యాయులు గంగిడి కిష్టయ్య ముగ్గుల పోటీలను పరిశీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. కోఆర్డినేటర్ ఎంఆర్పి బోడ చైతన్య, గ్రామస్తులు పాల్గొన్నారు.